


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను


విశాఖపట్నం, శనివారం 16-07-2022 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 256 పేజీలు : 08 వెల : 1 రూపాయి


# మంచి మా నైజం... సంక్షేమం మా సిద్ధాంతం



- పేదల కష్టాలు నేను చూశాను.. నేను విన్నాను
- మనది పేదల ప్రభుత్వం.. పేదలకు అండగా ఉండే ప్రభుత్వం
- వైఎస్సార్ వాహన మిత్ర పథకం నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి
- కులాలకు, మతాలకు అతీతంగా సంక్షేమ పాలన అందిస్తున్నామని ఉద్ఘాటన



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రజలకు మంచి చేయటం వైకాపా ప్రభుత్వం నైజమని, అందరికీ ఆమోదయోగ్యమైన సంక్షేమ పథకాలు అమలు చేయటం ఆదర్శనీయ సిద్ధాంతమని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మనది సంక్షేమ ప్రభుత్వమని, పేదలకు అండగా నిలిచే ప్రభుత్వమని ఉద్ఘాటించారు. నేను చూశాను.. నేను విన్నాను.. నేను ఉన్నాను అని చెప్పిన మాటకు కట్టుబడి వైఎస్సార్ వాహన మిత్ర పథకం ప్రారంభించానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వరుసగా నాలుగో ఏట వైఎస్సార్ వాహన మిత్ర పథకం నిధుల విడుదల కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం విశాఖ వేదికగా ప్రారంభించారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సభ నుంచి రాష్ట్రంలో 2.61 లక్షల మంది వాహనదారులకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున రూ.261.51 కోట్ల నిధులను వాహనదారుల ఖాతాలకు ఆన్‌లైన్ ద్వారా జమ చేశారు. కార్యక్రమంలో భాగంగా వాహన మిత్ర పథక లబ్ధిదారులు ముందుగా వారి అభిప్రాయాలను వెల్లడించారు.

అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మెహన్ రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో వాహన మిత్ర పథకం కింద ఒక్కో డ్రైవర్‌కు రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం చేసినట్లు చెప్పారు. కరోనా తరువాయి 7లో..

## సీఎం జగన్ ఏరియల్ సర్వే..

### ప్రభావిత జిల్లాలకు ఒక్కో సీనియర్ అధికారి



అమరావతి: (విజయభాను న్యూస్) : గోదావరి వరద ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్. అల్లూరి సీతారామరాజు, కాకినాడ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు సహా పలు జిల్లాల అధికారులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్. ఆయా ప్రాంతాల్లో వరద పరిస్థితులు, తీసుకుంటున్న చర్యలపై సీఎం జగన్ సమగ్ర సమీక్ష. ముంపు గ్రామాలు, వరద బాధితులకోసం ఏర్పాటుచేసిన శిబిరాలు, అందుతున్న సౌకర్యాలు, నిత్యావసరాల సరఫరా, అత్యవసర సేవలు, వైద్య సేవలు, మందులు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించిన సీఎం జగన్ వరద ప్రభావిత జిల్లాలకు ఒక్కో సీనియర్ అధికారి నియామకం వచ్చే 24 తరువాయి 2లో..

## రాష్ట్రపతి ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

అమరావతి: రాష్ట్రపతి ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. అసెంబ్లీ కమిటీ హాల్-1లో అధికారులు పోలింగ్ ఏర్పాట్లు చేశారు. 18న ఉదయం 8 గంటలకు మాక్ పోలింగ్ నిర్వహిస్తారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రాష్ట్రపతి ఎన్నికలు పోలింగ్ జరుగుతుంది. ఏపీలో 175 మంది ఎమ్మెల్యేలు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 25 మంది లోక్‌సభ సభ్యులతో పాటు రాజ్యసభ సభ్యులు కూడా పోలింగ్‌లో పాల్గొంటారు. రాష్ట్రపతి ఎన్నికల విధుల్లో 50 మందికి పైగా అసెంబ్లీ సిబ్బంది విధులు నిర్వర్తిస్తారు. ప్రస్తుత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పదవీకాలం వచ్చే నెల 24న ముగియనున్న నేపథ్యంలో నూతన రాష్ట్రపతి ఎన్నికకు ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) రాజీవ్‌కుమార్ షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. పార్లమెంటు, ఆయా రాష్ట్రాల శాసనసభల్లో పోలింగ్ నిర్వహిస్తారు. పోలింగ్ అనంతరం అన్ని బ్యాలెట్ తరువాయి 2లో..

## పెట్టుబడులే లక్ష్యం.. బంధం బలోపేతమే ధ్యేయం

- పశ్చిమ ఆస్ట్రేలియాతో ఒప్పందాల దిశగా ఆంధ్రప్రదేశ్
- పరిశ్రమలు, నైపుణ్యం, గనులు, ఖనిజాలు, విద్యుత్ రంగాలలో కలిసి పని చేయడానికి పరస్పర అంగీకారం
- నేడు విశాఖ వేదికగా వెస్టన్ ఆస్ట్రేలియా, ఆంధ్రప్రదేశ్ "వ్యూహాత్మక భాగస్వామ్యం
- పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్




అమరావతి(విజయభాను న్యూస్) : పెట్టుబడులే లక్ష్యం...బంధం బలోపేతమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో పశ్చిమ ఆస్ట్రేలియా భాగస్వామ్యం కాబోతున్నట్లు పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్ వెల్లడించారు. జూలై 16వ తేదీ శనివారం విశాఖపట్నంలోని 'రాడిసన్ బ్లూ' హోటల్ వేదికగా "వ్యూహాత్మక భాగస్వామ్యం" దిశగా ఏపీ, ఆస్ట్రేలియా కలిసి పని చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరిశ్రమలు, నైపుణ్యం, శిక్షణ , మెరైన్, ఫుడ్ ప్రాసెసింగ్, విద్యుత్, మైనింగ్ ,మాన్యుఫ్యాక్చరింగ్ సహా వివిధ రంగాల్లో తోడ్పాటుకు ఆంధ్రప్రదేశ్, వెస్టన్ ఆస్ట్రేలియా పరస్పర అంగీకారం ఒప్పందాలు చేసుకోనుందని మంత్రి స్పష్టం చేశారు. సోదర రాష్ట్ర ఒప్పందంలో భాగంగా గనులు, ఖనిజాలు, విద్య, శిక్షణ పశ్చిమ ఆస్ట్రేలియాతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ఒప్పందాలు చేసుకోనుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు, తరువాయి 2లో..




# రైతు భరోసా కేంద్రాలకు కంప్యూటర్లు పంపిణీ

## - అంకిత భావంతో పనిచేస్తూ ఎదగండి
## - రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు




శ్రీకాకుళం: బాధ్యతగా పనిచేసి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాలని రైతు భరోసా కేంద్రాలలో పనిచేసే సిబ్బందికి రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు సూచించారు. అంకిత భావంతో పనిచేసి ఎదగాలని ఆకాంక్షించారు. స్థానిక పెదపాడు క్యాంపు కార్యాలయంలో ఆర్బీకేలలో పనిచేసే సిబ్బందికి కంప్యూటర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనేమన్నారంటే... సానుకూలంగా పనిచేయండి మంచి ఫలితాలను అందుకోండి. ఎప్పుడూ పాజిటివ్ గా ఉంటేనే ప్రజలకు మనం చేరువ కాగలం. ఇదొక్కటే సానుకూల దృక్పథం వల్ల వచ్చే గొప్ప ప్రయోజనం. సమాజంలో గౌరవం వస్తుంది. ఉత్తమ నడవడి ద్వారానే సమాజంలో గుర్తింపు కానీ గౌరవం కానీ వస్తాయి. డబ్బుంటే రాదు, మంచి దుస్తులు వేసుకుంటే రాదు.. కేవలం నడవడి, వ్యక్తిత్వం ఆధారంగానే మంచి పేరు తెచ్చుకోవచ్చు. ఎంచుకున్న వృత్తిలో నీవు గొప్పవాడిగా ఎదిగితేనే ఈ సమాజంలో సముచిత గౌరవం దక్కుతుంది అన్న విషయం మరిచిపోవద్దు. గొప్పవాడిగా ఎదగడం అంటే పదిమందికీ సాయం చేయడం.. ఏదయినా సేవలు అవసరం అయితే అందించడం..అందులోనే గౌరవం. ఆ గౌరవమే సమాజంలో గుర్తింపు ఇస్తుంది. అంకిత భావంతో పనిచేసే గుణం చిన్నప్పటి నుంచే అలవాటు చేసుకోవాలి. చిన్నప్పటి నుంచే అటువంటి లక్షణాల విషయమై ఆకర్షితులు కావాలి.

గ్రామంలో రైతాంగం కోసమే పనిచేయడం ముఖ్యం.. ఏ మేరకు పనిచేయగలం అని ఆలోచించి పని చేయండి. వీలున్నంత వరకూ రైతులకు సాయ పడేందుకు కృషి చేయండి. విజయవంతం అయిన రైతులను ఆదర్శంగా చూపించి పంట సాగులోమేలిమి పద్ధతులను పాటించేలా చేయండి. లేదా మోటివేషన్ ద్వారా ఆయన్ను మార్చవచ్చా అన్నది కూడా ఆలోచించండి. ఏ విధంగా చూసుకున్నా గ్రామంలో మీ ప్రభావం స్పష్టంగా కనిపించాలి. ఇదే మీ నుంచి ప్రభుత్వం కోరుకుంటోంది. రైతలతో మమేకం అయి పనిచేయాలి. మీ పై రైతులకు గౌరవ భావం పెరగాలి. వీలున్నంత వరకూ రైతులతో ఇంట్రాక్ట్ అవ్వండి.

మీరు విజయవంతం అయితే ఈ దేశానికి అదెంతో ఉపయోగపడుతుంది. మీ అందరిపై నేను పెట్టుకున్న ఆశ నెరవేరాలని కోరుకుంటూ మీ అందరికీ శుభాకాంక్షలు చెబుతున్నాను. జేడీ శ్రీధర్, ఎడిఎ రజనీ, ఎఎంసి చైర్మన్ ముకళ్ల తాత బాబు, వైస్సార్సీపీ నాయకులు అంబటి శ్రీనివాసరావు, గోండు కృష్ణ, చల్లా శ్రీనివాస్ రావు, ముంజేటి కృష్ణ, కంచు వసంత, శాస్త్రి, పొన్నాడ రిషి, బగ్గు అప్పారావు, కరణం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## రహదారులపై జనసైనికులు నిరసన



మధురవాడ (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో రహదారులు దుస్థితి ముఖ్యమంత్రి కి తెలిసే విధంగా గుడ్ మార్నింగ్ సీఎం సర్ అని హాష్ టాగ్ తో జనసేన ఆధ్వర్యంలో శుక్రవారం భీమిలి నియోజకవర్గం ఇంచార్జి సందీప్ పంచకర్ల ఆధ్వర్యంలోకి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జీవీఎంసీ జోన్ 2 పరధిలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. గోతుల మధ్య రహదారిని వెదుక్కోవల్సిన దుస్థితి ఏపీ లో చోటుచేసుకుందని ఎద్దేవా చేసారు. రోడ్ల మీద ప్రయాణిస్తున్నప్పుడు ఒకటీ అరా గోతులు కనిపించడం సహజమని కానీ రాష్ట్రంలో మాత్రం గోతుల మధ్య రోడ్డును వెతుక్కోవలసిన పరిస్థితి నెలకొనడం దారుణమని విమర్శించారు. కొన్ని రహదారులు ఏకంగా ఈతకొలనులను మించిపోతున్నాయని రోడ్ల అభివృద్ధి చేయలేకపోతే కనీసం మరమ్మతులు చేయాలనే బాధ్యతను సైతం వైసీపీ ప్రభుత్వం గాలి కొదిలేసిందని అన్నారు. వీర మహిళా పోతిన అనురాధ నానాజీ మాట్లాడుతూ నీటి గుంతలతో రోడ్లు స్విమ్మింగ్ పూల్స్ ని తలపిస్తున్నాయని, అత్యంత దయనీయ స్థితిలో ఉన్న రోడ్లు నరకాన్ని తలపిస్తున్నాయని వీటిపై ప్రయాణించాలంటేనే ఎవరైనా జంకుతారని, ప్రజల ఇబ్బందులను ప్రభుత్వం గాలికొదిలేసిందని ఆరోపించారు. సంతోష్ నాయుడు మాట్లాడుతూ ఏపీలో గత మూడేళ్ళుగా రోడ్ల మరమ్మతులు జరగలేదని, ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతమని అన్నారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అధ్వానంగా మారిన రోడ్ల దుస్థితిని గౌరవ ముఖ్యమంత్రికి చేరే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు నిద్రమత్తులో ఉండి ప్రజలకు శాపంగా మారిన ఈ రోడ్లను బాగు చేసి ప్రజలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ప్రకాష్, వాంద్రసి శ్రీను తదితరులు పాల్గున్నారు.

## విశాఖకు సీఎం వైయస్ జగన్ వరాల జల్లు

**- విశాఖలోని హనుమంత వాక దగ్గర ఫ్లై ఓవర్ నిర్మాణానికి రూ.50 కోట్లు మంజూరు**
**- విశాఖ ఈస్ట్ ప్రాంతంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు మరో రూ.25 కోట్లు మంజూరు**
**- మత్స్యకార సోదరులకు షెడ్స్ మంజూరు**



విశాఖపట్నం (విజయభాను న్యూస్ ): వాహన మిత్ర కార్యక్రమం అనంతరం విశాఖపట్టణంలో పలు సమస్యలను నగర నాయకులు ముఖ్యమంత్రి ముందు ప్రస్తావించారు. దీనిపైన స్పందించిన ముఖ్యమంత్రి విశాఖకు వరాల జల్లు కురిపించారు. హనుమంత్ వాక దగ్గర ఫ్లై ఓవర్ నిర్మాణానికి రూ.50 కోట్లు, విశాఖ తూర్పు ప్రాంతంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు మరో రూ.25 కోట్లు మంజూరు చేస్తూ ప్రకటన చేశారు. అలాగే మత్స్యకార సోదరులకు షెడ్స్ కూడా మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. గతంలో కట్టుకున్న ఇళ్లు అధ్వాన్నంగా ఉన్నాయని అక్కరమాని విజయ నిర్మల చెప్పగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రణాళికయుత చర్యలు తీసుకుంటామని సీఎం వైయస్ జగన్ హామీ ఇచ్చారు. ముందుగా జిల్లా అభివృద్ధి గురించి కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున వివరించారు. సమన్వయ కృషితో జిల్లాను మరింత ప్రగతిపథకంలో నడిపిస్తామని పేర్కొన్నారు.

## 'డాల్ఫిన్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ' సహకారంతో 'విశాఖపట్నం ఫారెస్ట్ డివిజన్



ఆరిలోవ (విజయభాను న్యూస్) : విశాఖపట్నంలోని కంబాలకొండ వైల్డ్ లైఫ్ శాంక్చురరీలోని టెక్నాలజీ డెసిమినేషన్ సెంటర్‌లోని 'బయోడైవర్సిటీ సెంటర్'లోని ఔషధ లేదా మూలికా విభాగంలో ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. కమబాలకొండ వన్యప్రాణుల అభయారణ్యంలో 'బయోడైవర్సిటీ సెంటర్' అభివృద్ధిలో ఇది ఒక భాగం. ఈ కార్యక్రమంలో 50కి పైగా రకాల ఔషధ మొక్కలు నాటారు. అనంత్ శంకర్(డి ఎఫ్ ఓ), ధర్మరక్షిత్, (సబ్ డి ఎఫ్ ఓ),స్వర్ణలత (ఎఫ్ ఎస్ ఓ), డి ఎస్ సలారియా (నేచురలిస్ట్), డాక్టర్ ఏం. రామ మూర్తి (డి ఎన్ సీ ఎస్ మరియు బయోడైవరిస్టీ పార్క్ వ్యవస్థాపకుడు మరియు అధ్యక్షుడు). మంగతాయి (డి ఎన్ సీ ఎస్ సహ వ్యవస్థాపకుడు), సీవీ జోగారావు (డీఎన్‌సీఎస్ కార్యదర్శి), పలువురు అటవీశాఖ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## వాహన మిత్ర ద్వారా జిల్లాలో 20,711 మందికి లబ్ధి

**రూ.20.71 కోట్లు లబ్ధిదారుల ఖాతాలకు జమ చేసిన ముఖ్యమంత్రి**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వైఎస్సార్ వాహన మిత్ర పథకం ద్వారా విశాఖపట్టణం ఉమ్మడి జిల్లాలోని 20,711 మందికి లబ్ధి చేకూరింది. రూ.20.71 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి మీట నొక్కడం ద్వారా లబ్ధిదారుల ఖాతాలకు జమ చేశారు. వరుసగా నాలుగో ఏట జిల్లాలోని వాహనదారులకు ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదనంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ మేరకు నిధులను లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా ఆన్‌లైన్ ద్వారా జమ చేశారు. వాహన మిత్ర పథకంలో భాగంగా నాలుగు విడతలు కలిపి 1,25,522 మందికి గాను రూ.125.52 కోట్ల ఆర్థిక సాయం అందటం విశేషం. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఇతర జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# సీఎం జగన్ ఏరియల్ సర్వే..

గంటలు హైఅలర్ట్‌గా ఉండాలని సీఎం జగన్ ఆదేశం గోదావరి జిల్లాల్లో ఏరియల్ సర్వే పూర్తి చేసుకుని క్యాంప్ కార్యాలయానికి చేరుకున్న సీఎం వైఎస్ జగన్ వరద సహాయక చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్న సీఎం వైఎస్ జగన్ గోదావరి వరద ఉధృతి, సహాయక చర్యలపై సమీక్ష ఆయా జిల్లాల కలెక్టర్లు, రాష్ట్ర స్థాయి అధికారులకు దిశానిర్దేశం చేయనున్న సీఎం గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏరియల్ సర్వే చేపట్టారు. వరద ప్రభావిత ప్రాంతాలను సీఎం పరిశీలిస్తున్నారు. ముఖ్యమంత్రి వెంట హోంమంత్రి తానేటి వనిత ఉన్నారు. ఏరియల్ సర్వే అనంతరం అధికారులతో సీఎం జగన్ సమీక్షించనున్నారు.

విశాఖపట్నంలో వైఎస్సార్ వాహన మిత్ర కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. విశాఖ ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. అక్కడ నుంచి తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి బయలుదేరారు. గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం.. ఏరియల్ సర్వే నిర్వహించనున్నారు. అనంతరం వరదలపై అధికారులతో సీఎం వైఎస్ జగన్ సమీక్షించనున్నారు.

గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం ఏరియల్ సర్వే నిర్వహించనున్నారు. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లుచేస్తున్నారు. గోదావరి వరదలపై ప్రభావిత జిల్లాల అధికార యంత్రాంగం అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని సీఎం ఆదేశించారు. తన క్యాంపు కార్యాలయంలో గురువారం సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష సందర్భంగా వరదల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి ఈ ఆదేశాలు జారీచేశారు. ఇక గురువారం ఉదయం నాటి గోదావరి వరద పరిస్థితి గురించి సీఎం ఇరిగేషన్ అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

రానున్న 24 నుంచి 48 గంటల వరకూ వరదనీరు ఇంకా పెరిగే అవకాశముందని అధికారులు తెలిపారు. తెలంగాణలో గోదావరి నదిపై ఉన్న శ్రీరాంసాగర్ సహా బేసిన్‌లో ఉన్న అన్ని రిజర్వాయర్ల నుంచి కూడా భారీ వరదనీరు విడుదలవుతున్నట్లు వారు వివరించారు. దాదాపు 23 నుంచి 24 లక్షల క్యూసెక్కుల వరదనీరు వచ్చే అవకాశముందన్నారు.

ఆ మేరకు పోలవరం, ధవళేశ్వరం వద్ద ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనిస్తూ దిగువ ప్రాంతాల వారిని అప్రమత్తం చేయాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. వరద ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, అధికారులు అప్రమత్తంగా ఉంటూ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు.. ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి అక్కడ వారికి సహాయ శిబిరాలను ఏర్పాటుచేయాలని.. అలాగే, వారికి తగిన సౌకర్యాలను కల్పించాలన్నారు.

## పెట్టుబడులే లక్ష్యం.. బంధం బలోపేతమే ధ్యేయం

వివిధ రంగాల్లో పెట్టుబడులకోసం రెండు ప్రభుత్వాలు "అవకాశాల మార్గం"లో కలిసి పని చేస్తాయన్నారు. ఆంధ్రప్రదేశ్, పశ్చిమ ఆస్ట్రేలియాల మధ్య ఇప్పటికే సోదర రాష్ట్ర ఒప్పందం : పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలవన్ ఆంధ్రప్రదేశ్ లో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు, సాంకేతిక సహకారం , నైపుణ్యం అందించేందుకు పశ్చిమ ఆస్ట్రేలియా సంసిద్ధతతో ఉందని పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలవన్ వెల్లడించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, పశ్చిమ ఆస్ట్రేలియాల మధ్య సోదర రాష్ట్ర ఒప్పందం ఉందన్నారు. ఆ బంధం ఏపీతో మరింత బలోపేతం చేసుకునేందుకు ఆస్ట్రేలియా ప్రతినిధులు ఏపీకి వస్తున్నట్లు స్పష్టం చేశారు. వెస్టన్ ఆస్ట్రేలియా నుంచి ఆ ప్రభుత్వ మంత్రులు సహా మరో 90మంది ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నట్లు కరికాల వివరించారు. ఈ కార్యక్రమానికి విద్యుత్, అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఆర్థిక, నైపుణ్య శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పరిశ్రమలు,ఐ.టీ,వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్ , పశ్చిమ ఆస్ట్రేలియా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు పాల్గొననున్నారు.

## రాష్ట్రపతి ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

బాక్సులను పార్లమెంటుకు తరలించాల్సి ఉంటుంది. అక్కడే 21వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుంది. అదే రోజు ఫలితాలు ప్రకటిస్తారు. రాజ్యసభ సెక్రటరీ జనరల్ ఈ ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారు. రాష్ట్రపతి ఎన్నికల ఎలక్టొరల్ కాలేజీలో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు, అన్ని రాష్ట్రాల ఎమ్మెల్యేలు.. మొత్తం 4,809 మంది ఓటర్లు ఉంటారు. వీరిలో ఎంపీలు 776 మంది (లోక్‌సభ 543రాజ్యసభ 233) కాగా.. ఎమ్మెల్యేల సంఖ్య 4,033. నామినేటెడ్ సభ్యులకు (పార్లమెంటుంఅసెంబ్లీ) ఓటుహక్కు ఉండదు. ఎంపీలు పార్లమెంటులో, ఎమ్మెల్యేలు తమ అసెంబ్లీల్లో ఓటుహక్కు వినియోగించుకోవలసి ఉంటుంది. అత్యవసర పరిస్థితి ఏర్పడి.. ఎంపీలు తమ రాష్ట్రాల అసెంబ్లీల్లో, ఎమ్మెల్యేలు పార్లమెంటు కాంప్లెక్స్‌లో ఓటు వేయాలని భావిస్తే 10 రోజుల ముందే ఎన్నికల సంఘానికి తెలపాలి.

## స్టాల్స్ ను సందర్శించిన ముఖ్యమంత్రి

**ఆటో డ్రైవర్లకు ఆత్మీయంగా పలకరించిన సీఎం జగన్**



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : ఆటో డ్రైవర్లను ఆత్మీయంగా పలుకరించి వారి యోగ క్షేమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. వై.యస్.ఆర్. వాహన మిత్ర పథకంను రాష్ట్రంలోని లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీ కార్యక్రమం జిల్లా నుండి పంపిణీ చేయనున్న సందర్భంగా ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన వై.యస్.ఆర్. వాహన మిత్ర ఆటో, రహదారి భద్రత - జీవితానికి రక్ష, అభయం స్టాల్ లను పరిశీలించారు. ముందుగా ఆటో ఎక్కి స్టీరింగ్ పట్టుకుని ఆటో డ్రైవర్లలో ధైర్యాన్ని, వారికి మరింత భరోసా కల్పించారు. రహదారి భద్రత - జీవితానికి రక్ష స్టాల్ ను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వై.యస్.ఆర్. వాహన మిత్రకు సంబంధించిన ఆటో డ్రైవర్లుతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి డ్రైవర్లును ప్రతీ ఒక్కరుని ఆత్మీయంగా పలుకరించి వారి బాగోగులు గూర్చి అడిగి తెలుసుకుని, ప్రభుత్వం అండగా ఉంటుందని డ్రైవర్లలో ధైర్యాన్ని నింపారు. అనంతరం ఆటో డ్రైవర్లుతో ముఖ్యమంత్రి ఫోటో దిగారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు, జిల్లా ఇన్చార్జి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, రాష్ట్ర మంత్రులు పి. విశ్వరూప్, గుడివాడ అమర్ నాథ్, బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి, శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, అదీప్ రాజ్, పెట్ల ఉమాశంకర్ గణేష్, వాసుపల్లి గణేష్ కుమార్, కన్నబాబు రాజు, కరణం ధర్మశ్రీ, పాతపట్నం శాసన సభ్యులు రెడ్డి శాంతి, శాసన మండలి సభ్యులు వంశీ కృష్ణ యాదవ్, వరదు కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
I.A.126/2021 IN O.S.84/2021

**Between:**
Sri Buddala Guruyya and 4 others ...Plaintiffs
**And:**
Sri Gogineni Someswara Rao 5 others ...Defendants
**To**
**R-4. Sri Buddala polayya, S/o late Thata,Hindu,aged about 46 years,resident of Timmapuram,K.Nagarapalem,Bheemunipatnam mandal,Visakhapatnam District-531163.**

Take notice that the above-numbered **I.A.126/2021 in suit O.S.84/2021**,which was filed by the petitioners/plaintiffs against to Gogineni Someswara Rao and others for ad-interim injunction along with the main suit on the file of the above mentioned court and the same is posted to **29-07-2022**,you are, therefore,required to appear either in person or through a properly instructed Advocate at **10.30 A.M. on 29-07-2022** in the above captioned Court failing which all of you will be set exparte and the matter will be decided in yours absence.

**(By Order of the Hon'ble Court)**

Visakhapatnam, Dt.15-07-2022 — **S.ESWARA RAO**, Advocates for the Petitioners/Plaintiffs

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
O.S.84/2021

**Between:**
Sri Buddala Guruyya and 4 others ...Plaintiffs
**And:**
Sri Gogineni Someswara Rao 5 others ...Defendants
**To**
**D-4. Sri Buddala polayya, S/o late Thata,Hindu,aged about 46 years,resident of Timmapuram,K.Nagarapalem,Bheemunipatnam mandal,Visakhapatnam District-531163.**

Take notice that the above-numbered suit **O.S.84/2021**,which was filed by the plaintiffs against to Gogineni Someswara Rao and others for declaration and for other reliefs on the file of the above mentioned court and the same is posted to **29-07-2022**,you are, therefore,required to appear either in person or through a properly instructed Advocate at **10.30 A.M. on 29-07-2022** in the above captioned Court failing which all of you will be set exparte and the matter will be decided in yours absence.

**(By Order of the Hon'ble Court)**

Visakhapatnam, Dt.15-07-2022 — **S.ESWARA RAO**, Advocates for the Petitioners/Plaintiffs

IN THE HONOURABLE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S.655/2021

**Between:**
DHARMAVARAPU BALA SUNDARI ...Plaintiff
**And:**
TENALI RAMALEELA & 2 Others ...Defendants

**NOTICE**

TO
**D3: Tenali Mounika, D/o late Vijayababu, R/at D.No.57-28-23/1/5,Rams Arcade,Bhavani Gardens, ITI Junction,Visakhapatnam-530008.**

Please take notice that the above named Petitioner/Plaintiff has instituted the above case against you and the same stands posted to **22-07-2022** for your appearance, on that day at **10-30 A.M.** you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail,else the matter will be determined in your absence,ex-parte.

**P.KOTESWARA RAO**
**ADVOCATE**
**VISAKHAPATNAM**
**CELL:8501057554**

IN THE HONOURABLE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.A.280/2021 in O.S.655/2021

**Between:**
DHARMAVARAPU BALA SUNDARI ...Plaintiff/Plaintiff
**And:**
TENALI RAMALEELA & 2 Others ...Respondents/Defendants

**NOTICE**

TO
**R3/D3: Tenali Mounika, D/o late Vijayababu, R/at D.No.57-28-23/1/5,Rams Arcade,Bhavani Gardens, ITI Junction,Visakhapatnam-530008.**

Please take notice that the above named Petitioner/Plaintiff has instituted the above case against you and the same stands posted to **22-07-2022** for your appearance, on that day at **10-30 A.M**. you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail,else the matter will be determined in your absence,ex-parte.

**P.KOTESWARA RAO**
**ADVOCATE**
**VISAKHAPATNAM**
**CELL:8501057554**

IN THE HON'BLE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM XII ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM
MOP NO.486/2019

**Between:**
Aguru Sankar Rao ...Petitioner
**And:**
Sanjay Tiwari and others ....Respondents
**To**
**1. Sanjay Tiwari,**
**S/o: Ashok Tiwari, Aged:31 years,Occ: Driver,Address:Mukhia Danga PS, MGM,Jamsedpur Dist.,East Singhbhum, Jharkhand-831012.**
**2. P.Nageswara Rao**
**S/o: Late Simanchalam,Age:62 years, Residing at D.No.9-7-17/2,Sairam nagar, Gajuwaka,Visakhapatnam-530026.**
**3. Utility Transport Company, Chandmari,Nagaland.**

**NOTICE**

Please take notice that the above named Petitioner filed the above MOP against you and others for granting Compensation for the injuries sustained by him in the Road accident and the above matter coming for your appearance and stands posted to **01-08-2022**,therefore you should attend personally or through advocate on **01-08-2022 at 10.30 am** before the above Honourable Court,if you failed to attend,the Honourable court will be decided the matter in your absence.

Visakhapatnam, Date:14-07-2022 — **G.PARVATEESWARA RAO**, Advocate, Visakhapatnam, **Cell No.8801200039**

# ఐఎన్‌టిఎస్ఓ ఒలింపియాడ్‌లో శ్రీ చైతన్య సంచలనం



INTSOలో బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న శ్రీ చైతన్య స్కూల్స్ ప్రతినిధులు

విశాఖపట్నం (విజయ భాను న్యూస్) దేశ వ్యాప్తంగా 3వ తరగతి నుండి 10 వతరగతి వరు విద్యార్థులకు ఇటీవల జరిగిన ఐఎన్‌టిఎస్ఓ (ఇండియన్ నేషనల్ టేలెంట్ సర్చ్ ఒలింపియాడ్) 2021 పరీక్ష ఫలితాలలో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు రికార్డు స్థాయిలో అత్యధిక ర్యాంకులను సాధించి చరిత్ర సృష్టించారు.

ఒక్క విశాఖపట్నం సిటీ నుండే 4గురు విద్యార్థులు గ్రాండ్ ప్రైజ్‌లు (లాప్‌టాప్‌లు) సాధించి అగ్రస్థానాన నిలిచారు.

**1.ఎమ్.వేదాంత్; 2. జె.ప్రణవి; 3. సి.హెచ్.ప్రణీత; 4.పి.క్రిస్‌వాత్సల్య**

అలాగే ఉత్తరాంధ్ర జోన్ నుండి 8మంది విద్యార్థులు గ్రాండ్ ప్రైజ్‌లు (లాప్‌టాప్‌లు), 10మంది ట్యాబ్‌లు, 97మంది స్పెషల్ ప్రైజ్‌లు, 638మంది కన్సులేషన్ ప్రైజ్‌లు వీరితో పాటు 2276 మంది మెడికల్ + మెరిట్ సర్టిఫికెట్‌లను సాధించారని, ఈ ఫలితాల ద్వారా భారతదేశంలో శ్రీ చైతన్యయే నెం.1 అని మరోమారు నిరూపించిందని శ్రీ చైతన్య స్కూల్స్, ఉత్తరాంధ్రా ఎజిఎం ఎం.వి.సురేష్ తెలిపారు.

ఈ సందర్భంగా శ్రీ చైతన్య స్కూల్స్, అకడమిక్ డైరెక్టర్ సీమ మాట్లాడుతూ ఈ ఐఎన్‌టిఎస్ఓ ఫలితాలలో శ్రీ చైతన్య స్కూల్, వైజాగ్ జోన్ రాష్ట్రంలోనే నెం.1 స్థానాన్ని నిలబెట్టుకుందని, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, ప్రత్యేకమైన ప్రణాళికలతో కూడిన టెక్నో, సి.బ్యాచ్, సి-ఐపిఎల్ మరియు మెడికాన్ వంటి విశిష్టమైన ప్రోగ్రాముల ద్వారా ఇంతటి ఘన విజయాలు సాధించ గలుగుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య స్కూలు రామ్‌నగర్ బ్రాంచ్‌లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులకు శ్రీ చైతన్య స్కూల్స్ ఉత్తరాంధ్ర ఎ.జి.ఎం. ఎమ్.వి.సురేష్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సభలో రీజనల్ ఇన్‌ఛార్జి వై.అశిబాబు, జోనల్ అకడమిక్ కో-ఆర్డినేటర్‌లు, ప్రిన్సిపాల్స్, అకడమిక్ డీన్‌లు విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

## జగనన్న పాలనలో ప్రజలు ఎన్నో సంక్షేమ పథకాలను అందుకున్నారు

### చిట్టివలస జ్యూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం అధ్యక్షుడు జె.వి కైలాష్ రెడ్డి

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి విశాఖ లో వాహనమిత్ర ప్రారంభించి 2,61,516 మంది వాహనదారులుకు ఆర్థిక సహాయం అందించారనీ చిట్టివలస జ్యూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం అధ్యక్ష, జె.వి కైలాష్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వాలు ఎన్ని వచ్చిన కూడా ఈవిధంగా ఎవరూ ఆలోచించలేదనీ చెప్పారు. జగనన్న పాలనలో ప్రజలు ఎన్నో సంక్షేమ పథకాలను అందుకున్నారనీ పిల్లల నుంచి పెద్దవాళ్ళు కోసం ఆలోచించి వారికి సంక్షేమ పథ కాలను పెట్టారనీ, పాదయాత్ర లో ఇచ్చిన హామీలను తూచ తప్ప కుండా పాటిస్తున్నారనీ చెప్పారు.

ఈ కార్యకమం లో కార్యదర్శులు దల్లి అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులకు 75శాతం ఉపాధి అవకాశాలు కల్పించండి

### విజయభాను ప్రతినిధితో వార్డు ఇంఛార్జి అప్పికొండ



పరవాడ (విజయభాను న్యూస్) : జవహర్ లాల్ నెహ్రు పార్మసిటీలో మరియు హెూమీ బాబా క్యాన్సర్ అస్పత్రిలో స్థానికులు ఉపాది అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలాని 79వ వార్డు వైసిపి అద్యక్షులు అప్పికొండ మహలక్ష్మినాయుడు డిమాండ్ చేసారు. శుక్రవారం అయన విజయభాను ప్రతినిదితో మాట్ల డుతూ రాష్ట్ర ప్రభుత్వం 75 శాతం స్థానికులకు ఉద్యోగాలు అవకాశాలు కల్పించాలానీ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ఇక్కడ మాత్రం కనీసం క్లాస్ ఫోర్ ఉద్యోగాలు కూడా స్థానికులుకు కేటాయించడం లేదు అని తెలిపారు. దీనిపై ఇటీవలే స్థానిక మంత్రి వర్యులు గుడివాడ అమర్ నాథ్ ను మర్యాద పూర్వకంగా కలిసి స్థానికులుకు ఉద్యోగ అవకాశాలు కల్పించా లానీ కోరుతూ వినతి పత్రం అంద జేసాను అని తెలిపారు.

కంపెనీ యాజమాన్య ప్రతినిథులు స్పందించి స్థానికులుకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా 79వ వార్డు వైసిపి ఇంచార్జి అప్పికొండ మహలక్ష్మి నాయుడు కోరారు.

## భోగాపురం ఏ.ఎన్.ఎం కరుణకుమారి కి సేవా రత్న స్టేట్ అవార్డు





అవార్డు స్వీకరిస్తున్న కరుణకుమారి

చోడవరం(విజయభాను న్యూస్) : మండలంలోని గవరవరం సి హెచ్ సి పరిధి లో గల సి. భోగాపురం గ్రామ సచివాలయంలో...

ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్న పల్లా కరుణ కుమారి కి సేవ రత్న స్టేట్ అవార్డు వరించినట్లు గురు వారం ఆమె తెలిపారు. కరోనా మహమ్మారి విజృం భిస్తున్న సమయంలో...

ఉత్తమ సేవలు అందించి నందుకు మదర్ థెరిస్సా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఫౌండర్, ప్రెసి డెంట్ కే కృష్ణమూర్తి ఈ అవార్డును భోగాపురం లో ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా సహచర వైద్య సిబ్బంది, గ్రామ స్తులు, సన్నిహితులు పలువురు అభినందనలు తెలిపారు.

## మినీ గూడ్స్ వ్యాన్ ఢీకొనడంతో వ్యక్తికి గాయాలు

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : మినీవ్యాన్ ఢీకొనడంతో వ్యక్తికి గాయాల య్యాయనీ భీమిలి పోలీసులు చెప్పారు. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం భీమునిపట్నం మండలం, దాకమర్రి గ్రామానికి చెందిన సంకురుభుక్త శ్రీను (45) మంగళ వారం కూరగాయలు అమ్మడానికి నీలయమ్మ సత్రం జంక్షన్ వద్ద నిలబడిఉండగా విజయనగరం నుంచి తగరపువలస వెలుతున్న మినీ గూడ్స్ వ్యాన్ వేగంగా వచ్చి శ్రీను ను ఢీకొనడంతో గాయాలయ్యాయి. దాంతో చికిత్స నిమిత్తం క్షతగాత్రుడుని సంగివలస ఎన్.ఆర్ ఐ లో జాయిన్ చేసారు. ఈమేరకు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. బాది ,తుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సులభసాధ్యమైన షాపింగ్ కోసం ఫ్లిప్ కార్ట్ నూతన ప్రణాళికలు

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : దేశీయంగా వృద్ధి చెందిన ఈకామర్స్ మార్కెట్ ప్రాంగణం ఫ్లిప్‌కార్ట్ , దేశ వ్యాప్తంగా లక్షలాది మంది వినియోగదారులకు నమ్మకమైన భాగస్వామిగా తమ కమ్యూనికేషన్‌ను మరింత బలోపేతం చేస్తూ తమ వాగ్దానం సూపర్ ప్రొడక్ట్స్ ఎట్ సూపర్ ప్రైసెస్ విత్ సూపర్ స్పీడ్ ( సూపర్ స్పీడ్‌తో సూపర్ ధరల వద్ద సూపర్ ఉత్పత్తులు) ను వెల్లడించిందని దుష్యంత్ జయంతి చెప్పారు . ఈ తాజా విధానం గురించి వినియోగదారులకు మరింత అందంగా వెల్లడించేందుకు ఈ బ్రాండ్ ఇప్పుడు అలియా భట్‌ను ఫ్లిప్‌గాళ్ అవతారంలో తీసుకువచ్చిందన్నారు.

ఫ్లిప్‌గాళ్‌గా అలియా భట్

ఈ నూతన ప్రచారం ద్వారా ఈకామర్స్ ప్రీమియం బ్రాండ్లను ప్రతి ఒక్కరికీ చేరువచేయాలనే ఫ్లిప్‌కార్ట్ యొక్క నిబద్ధతను ప్రచారం చేయడంతో పాటుగా దేశవ్యాప్తంగా వేగవంతమైన డెలివరీ ద్వారా వాటిని అందుబాటులోకి తీసుకువస్తూ, వినియోగదారుల అవసరాల కోసం గోటు డెస్టినేషన్‌గా తనను తాను మార్చుకుంటుందని చెప్పారు.

## చిట్టివలస జ్యూట్‌మిల్‌లో మారు పేర్లతో ఉన్న కార్మికులకు న్యాయం చేయండి

### ఐఎన్టీయుసి అధ్యక్షులు కాకర్లపూడి వరహాలరాజు



భీమునిపట్నం (విజయభాను న్యూస్): చిట్టివలస జ్యూట్ మిల్ లో 375 మంది మారు పేర్లుతో ఉన్న కార్మికులకు న్యాయం చేయాలనీ ఐఎన్టియుసి అధ్యక్షులు కాకర్లపూడి వరహాలరాజు ,ఇంటక్ నేషనల్ సీనియర్ సెక్రటరీ మంత్రి రాజశేఖర్, ఎపి స్టేట్ ఇంటక్ వైస్ ప్రెసిడెంట్ నాగభూషణం, ఢిల్లీ లో పిఎఫ్ అడిషనల్ కమిషనర్ జగన్మోహన్ ని కలిసారు. మారుపేర్ల తో ఉన్న కార్మికుల కోసం వివరించి వారికి న్యాయం చేయాలని కోరారు. దాంతో జగన్మోహన్ వెంటనే స్పందించి విశాఖపట్నం పిఎఫ్ కమిషనర్ మణికంఠ తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ విషయమై మరొకసారి త్వరలో చెపుతామనీ వరహల రాజు చెప్పారు. అలాగే ఇదే విషయం పై సంభందిత అధికారులు తో కలసి మాట్లాడి ఇంటక్ నేషనల్ అధ్యక్షులు జి.సంజీవరెడ్డి తో కూడ మాట్లాడతామని వరహాల రాజు తెలిపారు.

## సీఎం జగన్ ను కలిసిన ఎమ్మెల్యే కన్నబాబురాజు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : వైయస్సార్ వాహన మిత్ర పథకంలో భాగంగా శుక్రవారం విశాఖపట్నం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎలమంచిలి నియోజక వర్గ శాసనసభ్యులు యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబురాజు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) కలిసి స్వాగతం పలికారు.

## భాష ఆయుధం కావాలి

### ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత





ప్రసంగిస్తున్న ఆచార్య కె.సమత

ఏయూ (విజయభాను న్యూస్) : భాష బలమైన ఆయుధంగా నిలుస్తుందని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. శుక్రవారం సాయంత్రం ఏయూ హెచ్ఆర్‌డిసి కేంద్రంలో నిర్వహించిన డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు ఫ్యాకల్టీ ఇండక్షన్ ప్రోగ్రాంను ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలన్నారు. ఆచార్యుల ధృక్పధాలలో మార్పు రావడం ఎంతో అవసరమన్నారు.

భాష ప్రభావవంతమైన మాధ్యమంగా నిలుస్తుందని, దీనిని ఉపయుక్తంగా నిలుపుకుంటూ యువతను తీర్చిదిద్దాలని సూచించారు. శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని, దీని ఫలితాలను విద్యార్థులకు అందించాలని చెప్పారు. కేంద్రం సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్ మాట్లాడుతూ బోధన ఏ విధంగా చేయాలో నిపుణులు తెలియజేస్తారన్నారు. శక్తివంతమైన యువతను తీర్చిదిద్దే బాధ్యత మీపై ఉందన్నారు. అనంతరం ఆచార్య సమతను సత్కరించారు.

## ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఏయూ అధికారులు

ఏయూ (విజయభాను న్యూస్): ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించిన వాహనమిత్ర కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మెక్కను బహూకరించి, వర్సిటీకి స్వాగతించారు. తొలిసారిగా ఏయూకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రిని స్వాగతిస్తూ, ఏయూలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయనకు వివరించారు. ఏయూ పాలక మండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్ ముఖ్యమంత్రికి మెక్కను బహూకరించారు.

# విజయభాను సంపాదకీయం

## మనోనిగ్రహమే మహా సాధనం !

'ఎవరో వస్తారని, ఏదో చేస్తారని, ఎవరూ వృథాగా కాలం వెళ్లబుచ్చకూడదన్నది' మన పూర్వీకుల సందేశం. నిరంతరాయంగా, ధర్మబద్ధంగా మన కర్తవ్యాలను నిర్వహిస్తూనే 'ఆత్మోద్ధరణ' దిశగా ప్రయాణించాలి. మళ్లీ మళ్లీ పుడుతూ చనిపోయే ('పునరపి జననం, పునరపి మరణం') కర్మబంధాలలో చిక్కుకొని అలమటించే పరిస్థితిని తెచ్చుకోకూడదు. ఈ మేరకు, 'విముక్తి (మోక్షం) కలిగించే తరుణోపాయాన్ని గీతాచార్యుడే మనకు సూచించాడు.

ఉద్ధరేదాత్మ నాత్మానం నాత్మానమవ సాదయేత్
ఆత్మైవ హ్యాత్మనోబంధుః ఆత్మైవ రిపురాత్మనః?
భగవద్గీత (6-5)

సంసార సాగరం నుంచి మనల్ని మనమే ఉద్ధరింపజేసుకోవాలి. లోకంలో మనకు మనమే మిత్రులం, మనకు మనమే శత్రువులం. బయటి శత్రువులను సామదాన భేదదండోపాయాలతో జయించవచ్చు. కానీ, శరీరం లోపలి అంతశ్శత్రువులను జయించడం చాలా కష్టం. ముఖ్యంగా మనసును జయిస్తే అదే మంచి మిత్రుడౌతుంది. జయించలేకపోతే అదే మన పాలిట శత్రువువలె మారి, మనల్ని కుంగదీస్తుంది. మానవులకు అతిపెద్ద శత్రువులైన 'కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యం' (అరిషడ్వర్గాలు) అనేవి మనలోనే ఉంటాయి. ఈ అంతర్గత శత్రువులు బాహ్యమైన వాటికన్నా ఎంతో హానికరమైనవి, నిర్దాక్షిణ్యమైనవి.

ఆత్మకు ఆత్మయే బంధువు, ఆత్మకు ఆత్మయే శత్రువు. ఎవరికి దాహమేస్తే వారే నీళ్లు తాగినట్లుగా ఎవరి సాధన వాళ్లే చేసుకోవాలి. ఎవరి జ్ఞానాన్ని వాళ్లే సంపాదించుకోవాలి. సద్గురువులను ఆశ్రయించి ధ్యానసాధన చేయాలి. గురు ముఖతఃగానీ, సద్గ్రంథాధ్యయనం వల్లగానీ ఆత్మజ్ఞానాన్ని పొందినవారే ఆత్మోద్ధరణ చేసుకోగలుగుతారు. ఏ విత్తనం నాటితే అదే మొక్క మొలిచినట్లు మనం ఏ విధమైన కర్మలు చేస్తుంటామో అదేవిధమైన ఫలితాలను పొందుతాం. గురువు, శాస్త్రం, దైవం కూడా చివరికి మన ఆత్మోద్ధరణకు దారి చూపేంతవరకే పరిమితం. మన కాళ్లతో మనమే నడిచినట్లు, మన కండ్లతో మనమే చూస్తున్నట్లు, మన ఆకలిని మనమే తీర్చుకుంటున్నట్లు మనల్ని మనమే ఉద్ధరింపజేసుకోవాలి.

మనసు చంచలమైంది. ఒకవంక మంచిపనుల వైపు, మరొక వంక చెడు ఆకర్షణలవైపు అది లాగుతూ ఉంటుంది. ఇంద్రియ నిగ్రహాన్ని ప్రయత్న పూర్వకంగా సాధించిన మనిషి మహోన్నతుడవుతాడు. ఇంద్రియ వ్యామోహంలో చిక్కుకున్నవాడు పతితుడవుతాడు. దశకంఠుడైన రావణుడు పది రకాలుగా ఆలోచించేవాడట. అతని నాలుగు తలలు మంచివైపు ఉంటే, ఆరు తలలు చెడువైపు లాగేవట. ఇంద్రియ చాపల్యమే మనిషి పతనానికి హేతువవుతుందన్నది నిజం. కాంచనాన్నీ (బంగారం), గాజు ముక్కనీ సమానంగా చూడగలిగిన శ్రీ రామకృష్ణ పరమహంస లాంటి మహానుభావులు లోకంలో చాలా అరుదుగా ఉంటారు. వివేకం, వైరాగ్యం కలిగినవారే మనసును జయించగలుగుతారు. అలా, మనోనిగ్రహం కలిగినవానికే మనసు మిత్రునిలాగా మారిపోతుంది. తన ఆప్తమిత్రుడు, బాల్య స్నేహితుడైన శ్రీ కృష్ణుని ఏదో అడగాలనే కోరికతో కుచేలుడు వెళ్లినా, స్వామి దివ్యత్వాన్ని కండ్లారా చూశాక, ఏమీ కోరకుండానే వచ్చేస్తాడు. అడగకుండానే ఐష్టైశ్వర్యాలనూ ప్రసాదిస్తాడు శ్రీకృష్ణ పరంధాముడు. అనన్య స్నేహభక్తి కుచేలునిదైతే, ఆశ్రిత వత్సలత పరమాత్మ తత్త్వం.

మనిషి ఎల్లవేళలా ధర్మబద్ధమైన, సకల ప్రాణి హితమైన కర్మలనే ఆచరించాలి. మనం చేస్తున్న పనులెలాంటివో ఎప్పటికప్పుడు సరిచూసుకుంటూ ఉండాలి. సాధనతో జ్ఞానాన్ని సమీకరించుకోవాలి. సృష్టిలోని ప్రతి ప్రాణినీ పరమాత్మ స్వరూపంగా చూస్తూ, ప్రేమభావంతో మెలగాలి. అమూల్యమైన కాలాన్ని వృథా చేయకుండా నిరంతరం సత్కర్మాచరణలతో మనసును అదుపులో ఉంచుకోవాలి. నకారాత్మక మనోభావాల (నెగెటివ్ థాట్స్) ప్రభావం వల్లనే ఒత్తిడి, కోపం, విపరీత ధోరణులు, దీర్ఘకాలిక అనారోగ్యం వంటివి కలుగుతాయని మనస్తత్వ శాస్త్రవేత్తలూ అంటారు.

## వెలమ సామాజిక భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించండి

### - ముఖ్యమంత్రి వైయస్ జగన్ కు వినతి పత్రం సమర్పణ



విశాఖపట్నం (విజయభాను న్యూస్ ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తరాంధ్ర విశాఖపట్నంలో వెనుకబడిన కులాల్లో ఒకటైన వెలమ సామాజిక వర్గానికి సొంతంగా భవన నిర్మాణానికి తగినంత స్థలాన్ని కేటాయించాలని విశాఖ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి బుడి ముత్యాల నాయుడు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఎమ్మెల్యే అదీప్ రాజ్, ఎమ్మెల్యే పెట్ల ఉమశంకర్ గణేష్ కలసి వినతిపత్రాన్ని అందజేశారు. వెలమ కుల సోదరులు వారి వారి కుటుంబ పోషణ, విద్య, జీవనాధార అభివృద్ధి నిమిత్తం దశాబ్దాల కాలం క్రిందట కుటుంబాలతో విశాఖపట్నంలో వారి అవకాశం మేరకు స్థిర నివాసములలోనూ మరియూ అద్దె నివాసములోను నివాసము ఉంటూ నేటికి సుమారు 6 (ఆరు) లక్షలు మంది అన్ని రంగాలలో ఉంటూ నివసిస్తున్నారు. దివంగత నేత, పేద, బడుగు, బలహీన వర్గాలవారి అభ్యున్నతికి పెద్ద పీట వేసిన ఆశాజ్యోతి, మాజీ ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖరరెడ్డి పాలనలో వారి వెన్నంటి ఉండి వెలమ సామాజిక కుల కుటుంబాలు వారి అడుగులో అడుగు వేస్తూ వారికి విధేయులుగా ఉంటూ వారి పాలనలో సంతోషంగా జీవించారు.

మమ్ములను అన్ని రంగాలలో ముందుకు నడిపించిన వై.యస్.రాజశేఖరరెడ్డి. నూతనంగా ఏర్పడిన రాష్ట్రంలో గత ప్రభుత్వ పాలనలో మా కుల అభివృద్ధి నోచుకోని పరిస్థితులలో రాజన్న తనయులు, పేదల పక్షపాతి, నిరంతరం రాష్ట్ర వెనుకబడిన కులాల సంక్షేమం, అభ్యున్నతి, అభివృద్ధికి పాటుపడుతూ ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి సుపరిపాలనలో మా వెలమ కులస్థులను భాగస్వామ్యులుగా చేయడమే కాకుండా నాటి నుండి నేటి వరకూ వున్న వెలమ సామాజికులను రాజకీయ రంగంలో, పరిపాలనలో అత్యుత్తమ స్థానాలలో నిలిపిన ఏకైక వ్యక్తి వై,యస్. జగన్ మోహన్ రెడ్డి ఎప్పటికీ వెలమ సామాజిక సోదర కుటుంబాల హృదయాలలో పదిలం కాగా నివసిస్తున్న విశాఖపట్నంలో వెలమ సామాజిక కుంటుంబాల అభ్యున్నతి కొరకై విశాఖపట్నంలో వెలమ సామాజిక కుల సోదరులు కొరకు వెలమ సామాజిక భవన నిర్మాణమునకు స్థలం మంజూరు చేయమని ముఖ్యమంత్రికి వినయపూర్వకముగా కోరుచున్నామని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తెలియజేశారు.

## ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించాలి

విశాఖపట్నం : ప్రతి శుక్రవారం "డ్రై డే" సందర్భంగా 25వ వార్డు ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగియుండాలని జివిఎంసి అదనపు కమిషనర్ ఎస్ ఎస్ వర్మ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జివిఎంసి మూడవ జోన్ 25వ వార్డు పరిధిలోని సీతంపేట వినాయక టెంపుల్, రెల్లి వీధి, కనకమ్మ వారి వీధి తదితర ప్రాంతాలలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, డిసి(రెవెన్యూ) ఫణిరాం ఇతర అధికారులతో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం, జివిఎంసి కమిషనర్ ఆదేశాల ప్రకారం ప్రతి శుక్రవారం "డ్రై డే"ను ప్రజలు విధిగా పాటించాలని సూచించారు. సీజనల్ వ్యాదులైన మలేరియా, డెంగ్యూ పై తీసుకోవలసిన చర్యలను ప్రజలకు వివరించారు. వార్డు సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లను టీం లుగా ఏర్పాటు చేసి ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం ఒక గంట వరకు ఒక టీం, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రెండవ టీం ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. శుక్రవారం వార్డు సచివాలయ సిబ్బంది, మలేరియా అధికారులు "డ్రై డే" సందర్భంగా ప్రతి ఇంటిని సందర్శించి వాడని నీటితొట్టెలు, పూల కుండీలు, ఖాళీ సీసాలు, కొబ్బరి బొండాలు వంటివి మీ ఇంటి పరిసరాలలో ఉంచకుండా చూడాలని ప్రజలకు వివరించారని తెలిపారు. మూడవ జోన్ పరిధిలో 97 వేల ఇళ్ళు ఉన్నాయని, వాటి పరిధిలో 73 సచివాలయాలలోని సిబ్బందిని టీం కు 5 గురు చొప్పున 365 టీం లను నియమించి ప్రతి శుక్రవారం వారు ప్రతి ఇంటిని సందర్శిస్తారని, టీంలు 6 నెలలు పని చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, ఎసిపి వెంకటేశ్వర రావు, ఎఎంఓహెచ్ డాక్టర్ ఎ. సునీల్, మలేరియా సిబ్బంది, సచివాలయ

## కవి సమయం

### జనారణ్యం లో మృగాళ్ళు

జనారణ్యం లో మృగాళ్ళు
మద్యం మత్తులో తూలుతూ
మానవత్వాన్ని మంటగలిపి
వావివరుసలు ఎరుగక
హద్దులెరుగని కామంతో
అబలలపై దాష్టీకాలు
పదవితో చెట్టపట్టాలు
అధికారులే పట్టే గొడుగులు
చట్టలకు, శిక్షలకు అతీతులు
ఈ నిస్సహాయ పరిస్థితులు ఇకనైనా మారాలి
నరరూపరాక్షసుల పీచమణిగి
కలియుగ కీచకుల తుత్తులు కోసి
మానవ మృగాళ్ళ మెడలు వంచి
చట్టం చట్రం లో బందించేందుకు
అందరం నడుం కడదాం
లింగ బేధం లేని
సమ సమాజన్ని నిర్మిద్దాం

సి.ప్రతాప్
ఫ్లాట్ నెంబర్ : 102, శుభ రెసిడెన్సీ
రైల్వే న్యూకోలనీ
విశాఖపట్నం - 530018

## పంచాంగం

మాసం : ఆషాడ; తిథి : తదియ సా.5.43; ధనిష్ట రా.8.01; రా.వ.2.54ల 4.26.
శనివారం 16-07-2022

a **మేషం** : విలువైన వస్తువుల కొనుగోళ్ళ నిమిత్తం ధనం బాగా ఖర్చు చేస్తారు. ఆస్తుల క్రయ విక్రయాలకు సంబంధించి అగ్రిమెంట్లు వాయిదా వేసు కోవాల్సి వస్తుంది. వాహనం ఇతరులకు ఇచ్చే విషయంలో లౌక్యంగా వ్యవహరించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది. b **వృషభం** :కుటుంబ విషయాలపై దృష్టి సారిస్తారు. మీ యత్నాలు గుంభనంగా సాగించాలి. ఇంటా ఒయటా మీ మాట చెల్లుబాటు కాగలదు. కొబ్బరి, పండ్లు, పువ్వులు, చిరు వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. ఓర్పుతో సర్దుకు పోవ టానికి యత్నించండి. బంధువులు, సోదరుల మధ్య ఆత్మీయతలు నెలకొంటారు. c **మిధునం** : బ్యాంకు డిపాజిట్లు దీర్ఘకాలిక పెట్టుబడులు అనుకూలం. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. స్థిర చరాస్తుల విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు. కిట్టని వారు మిమ్ములను తప్పు దారి పట్టించేందుకు యత్నిస్తారు. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో చుక్కెదు రవుతుంది. d **కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, వ్యవహార ఒప్పందాల్లో జాగ్రత్త అవసరం. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. బంధువులతో తగాదాలు ఒత్తిడి తప్పవు. ఒక స్థిరాస్తి కొనుగోలుకు అడ్డంకులు తొలగిపోగలవు. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండ టం శ్రేయస్కరం. e **సింహం** : తలపెట్టిన కార్యక్రమాలు ఆలస్యంగా సాగు తాయి. ఉద్యోగస్థులు సమర్థవంతంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. విద్యార్థులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవ హారాలు మీరు కోరుకున్నట్లుగానే వాయిదా పడతాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాన్ని తక్షణం వినియోగించుకోవాలి. f **కన్య** : పెద్దలుగా మీ బాధ్యతలు నిర్వహిస్తారు. సభలు, సమావేశాల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టు కుంటారు. ఎప్పటి నుంచి వాయిదా పడుతున్న పనులు పునఃప్రారంభ మవు తాయి. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు వాయిదా వేయాల్సి వస్తుంది. g **తుల** : కళల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఇచ్చిపుచ్చుకొనే వ్యవహారాలు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. ఉద్యోగస్తులకు బరువు బాధ్యతలు అధికం కావడంతో శ్రమాధిక్యత తప్పదు. ఆలయ సందర్శనాల్లో ఇబ్బందులు తప్పవు. ఏకాంతం కోసం చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి, తగు ప్రోత్సాహం లభిస్తుంది. h **వృశ్చికం** : ఆర్థిక విషయాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తారు. ఉపాధ్యాయులకు, మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. కాంట్రాక్టర్లకు ఇప్పటి వరకు వాయిదా పడుతున్న పనులు పునః ప్రారంభం కాగ లవు. మీ సమర్థత, నిజాయితీలకు ప్రభుత్వము నుంచి మంచి గుర్తిపు, రాణింపు లభిస్తుంది. i **ధనుస్సు** : వ్యాపారాల్లో ఆటుపోట్లను ధైర్యం ఎదుర్కొని లాభాల బాటలో నడిపిస్తారు. పలుకుబడి కలిగిన వ్యక్తుల సహకారం లభిస్తుంది. విద్యార్థులకు వేడుకలకు వేడుకలలో హడావుడి, చురుకు తనం అధికమవుతాయి. వైద్యులకు శస్త్ర చికిత్సల సమయంలో ఓర్పు, ఏకాగ్రత చాలా ముఖ్యం. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది. j **మకరం** : దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని అందరినీ ఆకట్టుకుంటారు. విద్యార్థులు బజారు తినుబండారాలు భుజించడం వల్ల అస్వస్థతకు లోనవు తారు. భార్యా భర్తల మధ్య అవగాహనాలోపం వల్ల సమస్యలు తలెత్తుతాయి. మీ కళత్ర మొండి వైఖరి మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది.

# "స్కూళ్ళు నోటీసు బోర్డుల్లో ఫీజులు వివరాలు ప్రదర్శించాల్సిందే

## బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ గొండు సీతారాం

శ్రీకాకుళం : రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు,కార్పొరేటు పాఠశాలల నోటీసు బోర్డులో ప్రతీ తరగతికి సంభందించిన పూర్తి ఫీజులు వివరాలు ప్రదర్శించాల్సిందే అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. శుక్రవారం శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన జిల్లా విద్యాశాఖాధికారి జి.పగడాలమ్మ, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ప్రోజెక్ట్ ఆఫీసర్ అనంతలక్ష్మి, జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ శ్రీలక్ష్మి,జిల్లా బాలల సంరక్షణ అధికారి రమణ,ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి శ్రీ చైతన్య,రవీంద్ర భారతి పాఠశాలల్లో ఆయన పర్యటించారు,ముందుగా పాఠశాలల్లో నోటీసు బోర్డ్ ల్లో ఫీజులు వివరాలు లేక పోవడంపై జిల్లా విద్యాశాఖాధికారిని ప్రశ్నించారు, తరగతి గదులు, మరుగు దొడ్లు,మంచినీటి సదుపాయాలు, ఆట స్థలాలు,అగ్నిమాపక నిరోధకాలు, దండనలు, ఉపాధ్యాయుల లైంగిక వేదింపులు, ఫీజులు చెల్లించడంలో ఉన్న తారతమ్యాలు,మానసిక ఒత్తిడులు పైన విద్యార్థులతో మాట్లాడి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేశారు, అనంతరం యుద్ధ ప్రాతిపదికన ఆయా పాఠశాలల్లో నోటీసు బోర్డు ల్లో దగ్గరుండి అతికింప జేశారు,అనంతరం సీతారాం మాట్లాడుతూ క్రమం తప్పకుండా కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలల్లో సందర్శనకు వెళ్లాల్సిన భాధ్యత సంభందిత మండల విద్యాశాఖాధికారులు ఇతర సిబ్బందిపై ఉందన్న విషయం మర్చిపోవద్దని సూచించారు,అన్ని స్థాయిల పాఠశాలల్లో ఫీజు వివరాలు ముఖ్యంగా సామాన్య ప్రజానీకానికి తెలియజేయాల్సిన అవశ్యకత,భాధ్యత ఆయా పాఠశాలల యాజమాన్యాలపై ఉందని అన్నారు, జిల్లాలోని అన్ని పాఠశాలలను తక్షణమే తనిఖీలు చేపట్టి ఫీజుల వివరాలు అతికించేలా విద్యా శాఖాధికారి చర్యలు చేపట్టాలని సూచించారు, పాఠశాలల్లో సదుపాయాలు కల్పనకు ఆయా యాజమాన్యాలు చేపడుతున్న చర్యలపై తమ కమిషన్ కు నివేదిక సమర్పించాలని ఆదేశించారు, ప్రైవేటు,కార్పొరేటు స్కూళ్ళు,కాలేజీలపై వచ్చే అన్ని రకాల ఫిర్యాదులపై కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు సారథ్యంలో స్పందించి ఆయా జిల్లాల అధికార యంత్రాంగాల నుండి పూర్తి సమాచారం సేకరిస్తుందని అన్నారు, ఇటువంటి వాటిపై ప్రతికూల నివేదికలు అందితే ఆయా పాఠశాలల,కళాశాలల అనుమతులు రద్దు చేయించేందుకు,బాలల హక్కుల పరిరక్షణ చట్టాలకు అనుగుణంగా వివిధ సెక్షన్ల ద్వారా కేసులు నమోదు చేసేలా సంభందిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు,అంతిమంగా బాలలు,వారి తల్లిదండ్రులే విజయం సాధించడంలో కమిషన్ చట్టబద్ధమైన కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ విజయ సునీతతో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం, జిల్లా విద్యాశాఖాధికారి జి. పగాడాలమ్మ , ఐ సి డిఎస్ పి డి అనంతలక్ష్మి,జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ



ఛైర్మెన్ యు. శ్రీలక్ష్మి,సభ్యులు రమణ మూర్తి,గన్నెప్పడు,జిల్లా బాలల సంరక్షణ అధికారి రమణ లు భేటీ అయ్యారు,జిల్లాలో బాలల ప్రత్యేక హోమ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కోరారు.అలాగే జిల్లాలో విద్యార్థులు,బాలలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించారు, నూతన శకానికి ఉపాధ్యాయులు నాంది పలకాలని కమిషన్ సభ్యులు సీతారాం అన్నారు,ఇందిరానగర్ కోలనిలోని సర్వశిక్షా అభియాన్ కార్యాలయం లో జిల్లా విద్యాశాఖాధికారి జి. పగడాలమ్మ ఆధ్వర్యంలో 30 మండలాల విద్యాశాఖాధికారులు సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీతారాం మాట్లాడుతూ కొత్త ప్రైవేటు పాఠశాలలు ఏర్పాటు చేసేటపుడు నూటికి నూరుశాతం అన్ని ధ్రువీకరణలు ఉంటేనే అనుమతులు జారీచేయాలని అన్నారు,అలాగే నిత్యం పాఠశాలలను తనిఖీ చేస్తూ ఫీజులు వివరాలు,ఇతర సదుపాయాలు కల్పించేందుకు పర్యవేక్షణాధి , కారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

# మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : మత్స్యకారులు డీజిల్ సబ్సిడీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ చేపల సుహాసిని వెంకటరమణ అన్నారు. శుక్రవారం మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడకలో ప్రభుత్వం మంజూరు చేసిన హెచ్ఎస్డి డీజిల్ సబ్సిడీ కార్డులను సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సముద్రంపై వేటకు వెళ్లే మత్స్యకారులకు ఒక లీటరు డీజిల్ పై రూ. 9 సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుందన్నారు.

నెలకు ఒక మోటరైజ్డ్ బోటుకు 300 లీటర్ల డీజిల్ కు సబ్సిడీ ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చిన్ని, గ్రామ మత్స్యకార సహాయకులు టి.డి.నాగేశ్వరరావు, అప్పల నారాయణ, సచివాలయ సిబ్బంది, మత్స్యకారులు పాల్గొన్నారు.

# టీచర్స్ హెల్ప్ గ్రూప్ ఆర్థిక సహాయం



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : టీచర్స్ హెల్ప్ గ్రూప్ ఆధ్వర్యంలో టీచర్స్ హెల్ప్ గ్రూప్ సభ్యులు ఆర్థిక సహకారంతో...

భీమిలి బోయ వీధికి చెందిన అరసవిల్లి పైడిరాజు అనారోగ్యంతో బాధపడుతున్నాడు అతనికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి కల్పవల్లి అనాధాశ్రమం వ్యవస్థాపకులు కోలా రాజేంద్ర కుమార్ ఆశ్రమ సభ్యులు కొచ్చర్ల బ్రహ్మజీ టీచర్స్ హెల్ప్ గ్రూప్ కోశాధికారి నయీమ్ అన్సారి టీచర్స్ హెల్ప్ గ్రూప్ సభ్యులు సుజాత కుమారి వెంకటరమణ, రమాదేవి టీచర్స్ హెల్ప్ వ్యవస్థాపక అధ్యక్షులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బొర్రా నుండి పాడేరు వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కొనసాగించాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పంచడి కృష్ణ డిమాండ్



అనంతగిరి, విజయబాను న్యూస్ : అరకు వేలి నియోజక వర్గం అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం, అనంతగిరి మీడియా మిత్రులకు మాట్లాడుతూ ప్రముఖ పర్యాటక కేంద్రమైన బొర్రా గృహాలు. సందర్శల కోసం స్థానిక గిరిజనుల కోసం.20 సంవత్సరములు గతంలో పాడేరు నుండి బొర్రా వరకు ఆర్టీసి బస్సు సౌకర్యము ఉండేది. గత మూడు సంవత్సరము నుండి ఈ బస్సు నిలిపేయడంతో ప్రస్తుతము అల్లూరి సీతారామరాజు జిల్లాగా పాడేరు కేంద్రం ఏర్పడింది.

గిరిజన విద్యార్థులు ఉద్యోగస్తులు గిరిజనులు వీరి సమస్యల కోసం జిల్లా కేంద్రానికి చేరుకోవాలంటే రెండు బస్సులు మారవలసి వస్తుంది సమయానికి బస్సులు రాకపోకలు లేకపోవడం వలన. బిజెపి పార్టీ పుణ్యమా అని పెరిగిన నిత్యవసర సరుకులు దరలు పెరగడం అనుగుణంగా పెట్రోల్ డీజిల్ రేట్లు పెరగడం వలన ప్రైవేటు వాహనాలు చార్జీలు. అధికమై. నానా అవస్థలు పడవలసిన దుస్థితి ఏర్పడింది. జిల్లా ఆర్టీసి అధికారులు దీని మీద దృష్టి పెట్టి ప్రజల సౌకర్యం కోసం బొర్రానుండి పాడేరు వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం తక్షణమే కల్పించాలని. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ వారికి .ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి పాడేరువారికి కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము.

## జిల్లాలో 5స్థానం కైవసం చేసుకున్న వెన్నెలపాలెం హర్షం వ్యక్తం చేసిన మండల ప్రజానీకం




పరవాడ : పరవాడ మండలం వెన్నెల పాలెం గ్రామపంచాయతీ లో ఇటీవల తేదీ 14- 6- 22 నుంచి 21 -6-2022 వరకు విజువల్ క్లీన్ జగనన్న స్వచ్ఛ సంకల్పం విలేజ్ గా వెన్నలపాలెం గ్రామ పంచాయితీ సెలెక్ట్ అయింది అని పైల బొబ్బిలి సత్తిబాబు తెలిపారు. శుక్రవారం అయన స్దానిక విలేఖర్లుతో మాట్లడుతూ పరవాడ మండలం వెన్నెలపాలెం గ్రామపంచాయితీకి విజువల్ క్లీన్ జగనన్న స్వచ్ఛ సంకల్పం విలేజ్ గా వెన్నెలపాలెం గ్రామం కైవసం చేసికుంది అన్నారు.మన జిల్లాలో 23 మండలలో గాను జిల్లాలో వెన్నలపాలెం గ్రామ పంచాయితీకి 5వ స్థానం వచ్చింది అన్నారు. ఇది ఒక గొప్ప విజయం గా భావిస్తూ మన సర్పంచ్ వెన్నల అప్పారావు సారధ్యంలో మనకి ఈ గౌరవం లభించింది అని పైల బొబ్బిలి సత్తిబాబు అనందం వ్యక్తం చేసారు.

# రూ.88 లక్షల 90 వేల వాహన మిత్ర ఆర్థిక సహాయం

## ఐటిడిఎ పిఓ రోణంకి గోపాల క్రిష్ణ





అల్లూరిజిల్లా.పాడేరు, విజయభాను న్యూస్ : జిల్లా లో 889 మంది వాహన మిత్రలకు రూ.88 లక్షల 90 వేల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని ఐటిడిఏ గోపాలక్రిష్ణ స్పష్టం చేసారు. శుక్రవారం స్థానిక కాఫీ హౌస్ ఆటో డ్రైవర్లకు వై ఎస్ ఆర్ వాహన మిత్ర ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో ఘాట్ రోడ్డులు ఎక్కువగా ఉంటాయని ఆటో డ్రైవర్లు బాధ్యతా యుతంగా క్రమ శిక్షణతో వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని చెప్పారు. ఐటిడి ఏ ఆర్థిక సహాయంతో ఎపి ఎస్ ఆర్ టిసిలో 18 బ్యాచ్లలకు భారీ వాహనాలు నడపడంలో శిక్షణ అందించామని చెప్పారు. ఆటో డ్రైవర్లు గిరిజనులకు ఎంతో రవాణా సదుపాయాలు కల్పిస్తున్నారని చెప్పారు.

ఆటో 'డ్రైవర్లకు ఆర్థిక భరోసా

పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుళి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మాక్సి క్యాబ్, ఆటో డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భరోసా అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వాహన మిత్ర పథకం అమలు చేసి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో 889 మంది ఆటో డ్రైవర్లు లబ్ధి పొందుతున్నారన్నారు.10,472'మంది గిరిజన ఆటోడ్రైవర్లకు ఆర్థికసహాయం అందుతుందన్నారు. గడప గడపకు కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల ఆదాయంపై అడిగి తెలుసుకుంటున్నామన్నారు. వాహన మిత్ర ఆర్థిక సహాయం అందని డ్రైవర్లు పూర్తి వివరాలతో గ్రామ సచివాలయంలో సూచించారు. ప్రమాదాలపై దరఖాస్తులు సమర్పించాలని, రవాణా శాఖ అధికారులు అవగాహనా సదస్సులు నిర్వహించాలని సూచించారు.

ఆటో సోదరులకు పండగ రోజు


అరకువ్యాలీ నియోజక వర్గం శాసన సభ్యులు చెట్టి పాల్గుణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఏలూరు సభలో చేసిన వాగ్దానం పక్కాగా అమలు చేస్తున్నారని చెప్పారు.

అరకు నియోజక వర్గం పరిధిలో 343 మంది లబ్ధిదారులకు రూ.34 లక్షల 30 వేలు వాహన మిత్రలకు ఆర్థిక సహాయాన్ని విడుదల చేయడం జరిగిందన్నారు. నాలుగు విడతలో ఒక్కొక్కరి రూ.40 వేలు లబ్ధిదారుల ఖాతాలకు జమ చేసారని చెప్పారు. అనంతరం లబ్దిదారులకు చెక్కును పంపిణీ చేసారు. అనంతరం జెండా ఊపి ఆటో ర్యాలీని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ డి పి రంగారావు, ఎ. ఎం. ఓ కె. వాసు, ఎంపిపి ఎస్. రత్నకుమారి, వైస్ ఎంపిపి కనకాలమ్మ, ఎంపిటిసిలు చిట్టెమ్మ, లకే రామకృష్ణ పాత్రుడు, పలువురు సర్పంచులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో రోడ్ల దుస్థితి పై

# ముఖ్యమంత్రి వైఖరి ఏమిటో చెప్పాలి

### జనసేన పార్టీ నాయకులు సాయిబాబా దురియా, అల్లంగి రామకృష్ణ, కిలో రాజా భారత్



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ (విజయభాను న్యూస్) మండలం లోగల కొత్త బల్లుగూడ పంచాయతీ పరిధిలోగల సుకూరు గూడా, కొర్రో గూడా గ్రామాల్లో జనసేన పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆయా గ్రామాల్లో శుక్రవారం జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు సాయిబాబా దురియా, మండల అధ్యక్షులు అల్లంగి రామకృష్ణ, కిలో రాజా భరత్ తదితరుల ఆధ్వర్యంలో ఆయా గ్రామ రోడ్ల దుస్థితి పై డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగినది, ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ గత నెల మున్సిపల్ అధికారులు తో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జూలై 15 కల్లా రాష్టంలో ఉన్న రోడ్ల గుంతలు ఉండావని , రోడ్ల సమస్య పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని చెప్పిన మీరు నేటి వరకు పూర్తి చేయకపోవడం తో రాష్ట్రంలో ఉన్న ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని మీ తీరు చాలా విడ్డూరంగా ఉందని, ఇప్పటికైనా జనసేన పిలుపుతో రోడ్ల దుస్థితి దృష్టి సారించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో...

జనసేన పార్టీ జనసైనికులు వీర మహిళలు రామారావు, రవి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మూడో డోసును ప్రతి ఒక్కరు విధిగా వేయించుకోండి

### సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు



పరవాడ (విజయభాను న్యూస్): ప్రికాషన్ డోసు 18 నుంచి 59 ఏళ్ల వారికి మూడో డోసును ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని స్దానిక పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పల నాయుడు ప్రారంభించారు. ఆజాద్ ఇక అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి జూలై 15 నుంచి 75 రోజులు అన్ని వ్యాక్సినేషన్ కేంద్రాల్లో ప్రికాషన్ డోసు పంపిణీ ప్రారంభం చేయనుంది అని పరవాడ వైద్యాదికారుడు డాక్టర్ రంజిత్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది సిహెచ్ ఒ కె.అప్పన్న,జానకీరామ్ ,నోడల్ పర్సన్ నాయుడు, కె.రత్నం, ఇంద్రా, మరియు ఆశాలు గ్రామ వాలంటీర్లు సచివాలయం సిబ్బంది తథితర్లు పాల్గొన్నారు.

# సహాయక చర్యలు ముమ్మరం చేయండి

### బీజేపీ గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు



అల్లూరి సీతారామరాజు. పాడేరు, విజయభాను న్యూస్ : రంపచోడవరం నియోజక వర్గ పోలవరం ప్రాజెక్టు వలన ముంపు 5 మండలాల్లోని 70 అడుగుల వరద నీరు చేరడం వలన అక్కడ ప్రజలు నీటి,విద్యుత్, ఆహారం లెక్కా ధూభ్ర పరిస్థితి ఉన్నారు మరియు ఇంటి బయట రాన్ని పరిస్థితుల్లో ఉన్నారు అని బీజేపీ గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమా మహేశ్వరరావు మరియు రాష్ట్ర గిరిజన మోర్చా విభాగం పర్యటనలో తెలిసింది.ఆ ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారులు సహాయ చర్యలు చేపట్టారు. కాని ఇంకా విసృతంగా చర్యలు చేపట్టి వారికి సురక్షిత ప్రాంతాలకు తరలించి తిండి,గుడ్డ, గుడ్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమెండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు,రాష్ట్ర ఎస్టి మోర్చా కోశాధికారి భి వి భారతి,జిల్లా ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు తుర్రం అశోక్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తూరు సర్పంచ్ సీతయ్య ఆధ్వర్యంలో పోడు పట్టాలు పంపిణీ



పోడుపట్టాలు పంపిణీ చేస్తున్న కొత్తూరు సర్పంచ్, సీతయ్య

అనంతగిరి విజయభాను న్యూస్ : అనంతగిరి మండలం కొత్తూరు పంచాయతీ తీగల మాడ గ్రామంలో అర్హులైన పోడుపట్టా దారులకు సర్పంచ్ సీతయ్య చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కొత్తూరు సర్పంచ్ సార, సీతయ్య మాట్లాడుతూ అర్హులైన గిరిజన రైతులు తప్పకుండా మరిన్ని పట్టాల కోసం సాగు చేస్తున్న భూము లపై దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు, అలాగే అర్. ఎఫ్. ఏ . 2005 డి.ఎల్. సి .-1 ప్రకారం ఎవరైనా గిరిజన రైతులు పట్టాలు పొంది ఉన్నచో వారందరూ కూడా ఉపాధి హామీ కార్యలయంలో తమ యొక్క పట్టా వివరాలు నమోదు చేసుకోవాలని అట్టి నమోదు కాబడిన పట్టాలకు గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వ అందిస్తున్న వంద రోజులు పని దినాన్ని 150 రోజులుగా పెంచుకోవచ్చని పట్టదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ సుకురు,సింహాచలం,వి, ఆర్, ఒ గంగమ్మ, గ్రామ వాలంటీర్ రాంబాబు,సర్వే యర్ మదు, రాము నాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అనంతగిరి మండలశాఖ కార్యవర్గం ఎన్నిక



అనంతగిరి, విజయభాను న్యూస్ : అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం అనంతగిరి మండల శాఖ ఎంపిక, %ఫ్స్ర%,3, ఏయస్ఆర్ జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి గారు, ప్రధాన కార్యదర్శి బోయిపల్లి సింహాచలం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సబ్లారి గురుదొర, అరకు జోన్ జాయింట్ సెక్రెటరీ వై జానకి రామ నాయుడు గారు ఆధ్వర్యంలో అనంతగిరిలో 14/07/ 2022 తేదీన అనంతగిరి మండల శాఖ కార్యవర్గం ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షులుగా శ్రీ దుంబరి సన్యాసిరావు ,ప్రధాన కార్యదర్శిగా పాతూని రాంప్రసాద్ గౌరవ అధ్యక్షులుగా వంజవంజుల ఈశ్వరరావు, వర్క్ ప్రెసిడెంట్ గా ప్రధాని సోమ్రు, ఉపాధ్యక్షులుగా సలుగు దేవుడు,కొర్రు అనిల్ , కోశాధికారిగా వంతల మురళి, మహిళా కార్యదర్శిగా దూర్ శాంతి, కార్యదర్శులుగా సిరగం లక్ష్మణరావు, దూరు త్రినాధ్, ముఖ్య సలహాదారులుగా కొర్ర రామచందర్, కుమిడి సింహాద్రి, రామస్వామి, బిఎస్ఎన్ఎల్ పడాల్, నిన్ను గురు, పుడిగిదేముడు, కంబిడి పొన్నాలు వంతల భాస్కరరావు, మజ్జి రఘు, కార్యవర్గ సభ్యులుగా దండుసేన రమేష్ నాయుడు, కిల్లో రామచందర్, ప్రధాని శ్యాంసుందర్, ఎం సురేష్ ,గుబాయ్ త్రినాథ్ , అల్లంగి అద్దు, సురబోయి అర్జున్, ఎస్ విజయ్, ఎం భాను, కే కృష్ణవేణి ,జే సుధారాణి, జి విజయశాంతి ,ఎం దయానిధి, కే పేరంటాలు పి రమేష్.. తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,

# నిరుపేదలకు బట్టలు పంపిణీ



అనకాపల్లి, విజయభాను న్యూస్ : పట్టణంలో కస్పా వీధిలో పార్లమెంట్ పార్టీ పరిశీలకులు దాడి రత్నాకర్ జన్మదినం సందర్భంగా శుక్ర వారం మాజీ కౌన్సిలర్ కోటిపల్లి జేజిబాబు ఆధ్వర్యంలో100 పేదలకు బియ్యం బట్టలలో పంపిణీ చేశారు.

ఈ కార్య క్రమంలో వైసీపీ యువ నాయ కుడు కాంౘ్రేగుల శ్రీరామ్, స్వర్ణకార సంఘ అధ్యక్షులు వెదురుపతి సుందరయ్య బాబి, సెక్రెటరీ అమలాజి శ్రీను, గొలి మురళి, భాగ్యలక్ష్మి, మళ్ల పద్మ, మల్లిబాబు, ఎస్.సతీష్, వరకుమార్ కోటిపల్లి శ్రీనివాస మరియు విశ్వబ్రాహ్మణ సంఘాలు నిరుపేదలు పాల్గొన్నారు.

# పరవాడ మండలం తెలుగుదేశం పార్టీ కమిటీ నియామకం

## మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులుగా వియ్యపు, ఇందల





పరవాడ, విజయభాను న్యూస్ : పరవాడ మండల తెలుగుదేశం పార్టీ కమిటి నియామకం శుక్రవారం జరిగింది.మండలటిడిపి పార్టీ అద్యక్షులుగా వియ్యపుచిన్నా,బొండా తాతారావు (మాజీ సర్పంచ్ (ఉపాధ్యక్షులు,) కెఎల్ వి ప్రసాద్ (మధు ఉపాధ్యక్షులు ,ఇందల కొండల రావు ( ప్రధాన కార్యదర్శి) , కార్య నిర్వహణ కార్యదర్శి లు గాచింత కాయల మహేష్, పైల బుజ్జి , సాలపు అమ్మాజీ , కార్యదర్శి లుగా గండి నరిసింగ రావు , వర్రీ వసంత రావు (ఉప సర్పంచ్), గొంతిన అప్పల రాజు, కోశాధికారి :- యాసరపు కనకారావు ( మాజీ ఎంపిటిసి), అధికార ప్రతినిధి :-మడక రాజు నాయుడు ( మాజీ సర్పంచ్), కార్య వర్గ సభ్యులు గా మేడిశెట్టి అప్పారావు ,ఈర్లే సతీష్ ,కోన కృష్ణ ,తిక్కడ చిన్నారావు మరి కొంత మంది సభ్యులు తో పాటు కమిటీ పూర్తి చేయటం జరిగింది. ఈ కమిటీ సభ్యులు అందరిని నియమించిన మాజీ మంత్రి వర్యులు బండారు సత్యన్నారాయణ మూర్తి కి , రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పల నాయుడు కి , పైలా జగన్నాథ రావు ( మాజీ జడ్పిటిసి సభ్యులు) కి మాసవరపు అప్పల నాయుడు (మాజీ ఎంపిపి) కి , అట్ట సన్యాసి అప్పారావు కి మండల తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# వరుసగా నాలుగో ఏడాది వైఎస్సార్ వాహన మిత్ర ఆర్థిక పథకం కార్యక్రమం

## రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ చైర్ పర్సన్ బొడ్డు అప్పలకొండమ్మ, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డు అప్పల నాయుడు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వరుసగా నాలుగో ఏడాది వైఎస్సార్ వాహన మిత్ర ఆర్థిక పథకం ద్వారా ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సాయమందించారని రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ చైర్ పర్సన్ బొడ్డు అప్పలకొండమ్మ, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డు అప్పల నాయుడు కొనియాడారు. శుక్రవారం విశాఖ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాహనమిత్ర నాల్గవ విడత లబ్ధిదారులకు ఆన్ లైన్ ద్వారా వారి బ్యాంక్ ఖాతాలకు బదిలీ చేసిన సభలో శాసనసభ్యులు,శాసనమండలి సభ్యులు ,ఇతర కార్పొరేషన్ చైర్మన్ లు, నాయకులతో కలిసి పాల్గొన్న బొడ్డు దంపతులు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా మేని ఫెస్టోలో ఇచ్చిన హామీ లన్నింటినీ నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుం దన్నారు. వాహనమిత్ర పథకం ద్వారా ఆటోలు, టాక్సీలు, మ్యాక్సీ క్యాబ్ వాహన యజమానులు, డ్రైవర్లకు ఆర్థిక సహాయం అందజేస్తాం దన్నారు. ఆటో,ట్యాక్సీ లు నడుపుతూ తమకు తాము స్వయం ఉపాధిని కల్పించు కుంటూ, స్వశక్తిమీద తమ కుటుంబాలను పోషించు కుంటూ,రోజూ లక్షలమంది ప్రయాణికులకు సేవలం దిస్తున్నారని కొనియాడారు. పాదయాత్రలో ఆటో డ్రైవర్ ల కష్టాలు విని, వారికి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ వరుసగా నాలుగో ఏడాది వాహనమిత్ర అమలు చేసిన జగన్మోహన్ రెడ్డి కి బొడ్డు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

# సజావుగా సిఆర్‌టిల బదిలీలు






అల్లూరిజిల్లా, పాడేరు, విజయభాను న్యూస్ : గిరిజన సంక్షమ శాఖ జి.పి.ఎస్ పాటశాలల సి అర్ టి ల బదిలీలు సజావుగా జరిగాయి. శుక్రవారం ఐటిడిఏ సమావేశమందిరంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆర్. గోపాల కృష్ణ 139మంది సి ఆర్ టిలకు కౌన్సిలింగ్ నిర్వహించి సి ఆర్ టీ లు కోరుకున్న స్థానాలకు బదిలీలు చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షమశాఖ డిడి ఐ. కొండలరావు,పర్యవేక్షకులు శ్రీనివాస రెడ్డి, సి ఆర్ టి యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన విద్యార్థులు

## - ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు




ఏయూ(విజయభాను న్యూస్) : ఆంధ్రవిశ్వవిద్యాలయానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డికి ఏయూ, అనుబంధ కళాశాలల ఇంజనీరింగ్ విద్యార్థులు అపూర్వ స్వాగతం పలికారు. వాహన మిత్ర కార్యక్రమంలో పాల్గొనడానికి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానానికి వచ్చిన ముఖ్యమంత్రికి ఇంజనీరింగ్ చదువుతున్న సుమారు 5 వేల మంది విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. విద్యారంగంలో సంస్కరణలు తీసుకువస్తూ, ఉన్న విద్యను పేదలకు సైతం చేరువ చేస్తున్న తమ ప్రియతమ ముఖ్య మంత్రికి హృదయపూర్వకంగా స్వాగతం పలికారు. అమ్మ ఒడి, విద్యా దీవెన వసతి దీవెన వంటి సంక్షేమ పథకాలను నిర్వహిస్తూ విద్యావంతుల సంఖ్యను పెం పొందించడానికి కృషిచేస్తున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్య మంత్రి కాన్వాయ్ ఏయూలో ప్రవేశిం చిన దగ్గరనుంచి సభావేదికకు వెళ్లే వరకు విద్యార్థులు థాంక్యూ సిఎం అంటూ ప్లకార్డులతో స్వాగతం పలికారు. రోడ్డుపక్కనే నిలబడి ముఖ్యమంత్రికి చిరునవ్వుతో స్వాగతం పలికారు.

విద్యార్థుల అపూర్వస్వాగతానికి ముగ్ధులైన ముఖ్యమంత్రి కాన్వాయ్ వేగాన్ని తగ్గించి నెమ్మదిగా విద్యార్థులను చిరునవ్వుతో పలకరిస్తూ కదిలారు. తమ అభిమాన నాయకుడిని చూసిన విద్యార్థులు జై జగన్ అంటూ నినదించారు.

# ఘనంగా సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్

## - ముఖ్య అతిథిలుగా సినీ హీరో సుమన్, మాజీ మంత్రి దాడి, ఎంపీ సత్యవతి

## - అనకాపల్లి లో కరాటే అకాడమీ ఏర్పాటుకు హామీ నిర్వాహకులు శ్రీరామ్ కు అభినందనలు




అనకాపల్లి, విజయభాను న్యూస్ : క్రీడలతో ప్రతి ఒక్కరికీ ప్రయోజనం చేకూరుతుందని, శారీరక, మానసిక వికాసం కలుగుతుందని వక్తలు పేర్కొన్నారు. అనకాపల్లి ఇండోర్ స్టేడియంలో రెండు రోజుల పాటు నిర్వహించిన సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు ఘనముగా ముగిశాయి. ఈ సందర్భంగా అతిధులుగా మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, ఎంపీ డాక్టర్ సత్యవతి, సినీ నటులు సుమన్, వైసీపీ నాయకులు దాడి రత్నాకర్ మాట్లాడారు. క్రీడాకారులను ప్రోత్సహించే ప్రసంగం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. సినీ నటులు సుమన్ మాట్లాడుతూ కరాటే తో ఆత్మ రక్షణ చేసుకునే శక్తి వస్తుందన్నారు. కరాటే తో అత్యున్నత స్థాయికి ఎదిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ పరముగా కూడా ప్రోత్సహం అందించాలన్నారు.

డబ్బులు కూడా తీసుకోకుండా రాష్ట్రములో ఎక్కడ పోటీలు జరిగిన తాను పాల్గొంటానన్నారు. వైసిపి నాయకులు దాడి రత్నాకర్ మాట్లాడుతూ అనకాపల్లి క్రీడ లకు, కళ లకు పుట్టినిల్లు అన్నారు. క్రీడలకు సంబంధించి గతములో వీర వీరభద్రరావు చేసిన కృషిని గుర్తు చేశారు. అనకాపల్లిలో త్వరలోనే కరాటే అకాడమీనీ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాట్లాడుతూ కరాటే పోటీల నిర్వహకులను అభినందించారు. రాష్ట్రంలో దిశా చట్టాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. తప్పు చేసినవారికి శిక్షను పక్కాగా అమలు చేయాలి కానీ ఇతర చర్యలేవి మేలుకరము కాదన్నారు. కరాటే మహిళలకు ఆత్మ రక్షణగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. రెండు రోజులపాటు నిర్వహించిన పోటీలు అందరిని ఆకట్టుకున్నాయి. దాని రక్తాకర్ జన్మదినము సందర్భంగా ఆయన అభిమాని కాంౘ్రేగుల శ్రీరామ్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడంపై ప్రశంసలు వెల్లువెత్తాయి. సామాజిక సేవలో ఉండే ఆయన మాజీ మంత్రి దాడి వీరభద్రరావు పేరిట తరచూ ఏదో ఒక కార్యక్రమం నిర్వహించడం పరిపాటన్నారు. డి వి ఆర్ కప్ పేరిట భారీ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో రాష్ట్రాల నుంచి 500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు..ఇదే వేదికపై రత్నాకర్ జన్మదిన వేడుకలను భారీగా నిర్వహించారు .అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పోటీలకు నాలుగు రాష్ట్రాల నుంచి క్రీడాకారులు పాల్గొనడం పర్యవేక్షకులుగా క్రీడా నిపుణులు పాల్గొన్నారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీల్లో ఆంధ్రప్రదేశ్ టీమ్ మొదటి స్థానం సాధించగా రెండో స్థానములో తెలంగాణ కు చెందిన క్రీడా కారుడు, మూడో స్థానంలో తమిళనాడు నిలిచింది.

కార్యక్రమంలో సినీనటులు ప్రసన్నకుమార్, కార్పొరేటర్లు భాస్కర్ నీలిమ, పీలా రాంబాబు సౌజన్య, వైసీపీ నాయకులు, డాక్టర్ విష్ణుమూర్తి, దాడి ఈశ్వరరావు, కాంౘ్రేగుల సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.




# వ్యాధులపై అప్రమత్తంగా వ్యవహరించండి

## వైద్యులకు సూచించిన ఎంపీపీ శెట్టి నీలవేణి





అనంతగిరి, విజయభాను న్యూస్ : అప్రమత్తంగా వ్యవహరించి మలేరియా డయేరియా డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుంట ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని భీమవరం వైద్య సిబ్బందికి ఎంపీపీ శ్రీమతి శెట్టి నీలవేణి సూచించారు. ఆమె శుక్రవారం ఆకస్మికంగా భీమవరం పీహెచ్ సీని తనిఖీ చేశారు. అక్కడ సిబ్బంది వివరాలను అందుతున్న వైద్యం తీరును పరిశీలించారు. డాక్టర్ సంతోష్ రావుతో మాట్లాడి, మలేరియా కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా లేనివిధంగా భీమవరం పరిధిలో మలేరియా కేసులు ఎక్కువగా నమోదు అవుతున్న నేపథ్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఆసుపత్రి ఆవరణ శుభ్రంగా ఉండేటట్టు చూడాలని ఆమె సూచించారు. ఆసుపత్రిలో నాడు నేడు పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గుమ్మకోట సచివాలయంలో రైతులకు దాన్యం వరి విత్తనాలను పంపిణీ చేశారు. రైతులకు వైయస్సార్ సర్కార్ అండగా ఉంటూ సబ్సిడీపై విత్తనాలను అందజేస్తుందని తెలిపారు. లిఅరకులోయ శాసనసభ్యులు చెట్టి పాల్గుణలి ఆదేశానుసారం గ్రామాల్లో పర్యటించి, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో లిగుమ్మకోట సర్పంచ్ పాగి అప్పారావు,లి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మంచి మా నైజం.. సంక్షేమం మా సిద్ధాంతం





సమయంలోనూ వాహన మిత్ర పథకం అమలు చేసినట్లు గుర్తు చేశారు. మూడేళ్లలో రూ.1.65 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామని సీఎం పేర్కొన్నారు. ఎక్కడా కూడా లంచాలు లేవు, వివక్ష లేదన్నారు. కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. దేవుడి దయతో వరుసగా నాలుగో ఏడాది కూడా వాహన మిత్ర ద్వారా రూ.2,61,516 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున రూ.261.51 కోట్ల ఆర్థిక సాయం నేరుగా ఇక్కడ బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేయడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఎవరి మీదా ఆధారపడకుండా స్వయం ఉపాధి పొందుతూ కుటుంబాలను నెట్టుకొస్తున్న వాహనదారులకు అండగా నిలిచేందుకే ఈ పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామని గుర్తు చేశారు. డ్రైవర్ అన్నదమ్ములకు, అక్కచెల్లెమ్మలకు ఈ మూడేళ్ల కాలంలోనే రూ.1,000 కోట్లకు పైగా, ఈ రోజుతో కలిపి ఒక్కో కుటుంబానికి రూ.40 వేలు వారి ఖాతాల్లోకి జమ చేసిన మొట్ట మొదటి ప్రభుత్వం, రాష్ట్ర, దేశ చరిత్రలో ఇంతగా ఆలోచన చేసిన ప్రభుత్వం మరొకటి లేదని ఉద్ఘాటించారు. పాదయాత్ర చేస్తున్న సమయంలో నా డ్రైవర్ సోదరులు ఏలూరులో నన్ను కలిసి వారి కష్టాలను చెప్పారని అందుకే ఈ రోజు ఇచ్చిన మాటకు కట్టుబడి వాహన మిత్ర పథకాన్ని ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే అందుబాటులోకి తీసుకొచ్చామని గుర్తు చేశారు.

కరోనా కష్టకాలంలో మీకు తోడుగా నిలువవలసిన అవసరం ఎంతైనా ఉందని భావించా.. ప్రభుత్వానికి ఆదాయం రాని పరిస్థితి ఉన్నప్పటికీ పేదలకు తోడుగా నిలిచామని, పథకాలను ఆపలేదని పేర్కొన్నారు. ఈ మూడేళ్లలో రూ.1.65 వేల కోట్లు పథకాల కోసం వెచ్చించామని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో గతానికి, ఇప్పటికీ తేడాను గమనించాలని సూచించారు. అప్పటి కన్నా.. ఇప్పుడు చేస్తున్న అప్పులు కూడా తక్కువే అయినా వారు మంచి చేయలేకపోయారు.. మనం చేస్తున్నాం అని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. ఒకటిన్నర కోట్ల కుటుంబాలకు ఇంటింటికీ కూడా మంచి చేస్తున్న మనందరి ప్రభుత్వం అన్నది జ్ఞాపకంలో పెట్టుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నానని అన్నారు. ఈ రోజు వాహన మిత్ర ద్వారా వరుసగా నాలుగో ఏడాది అందిస్తున్న ఈ సహాయం సామాన్యుడి పట్ల, సమాజం పట్ల ప్రభుత్వ బాధ్యత ఏ స్థాయిలో ఉందన్నదానికి నిదర్శమని పేర్కొన్నారు. గతంలో ఫైన్ల రూపంలో ఆటో డ్రైవర్ల నుంచి 2014-2015 నుంచి 2018-19 వరకు దాదాపు రూ.40 కోట్ల వరకు వాహన దారుల నుంచి గుంజుకున్నారని విమర్శించారు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత 2019-2020లో ఆటో డ్రైవర్ల వద్ద వసూలు చేసింది కేవలం రూ. 68 లక్షలు, 2020-21లో రూ.35 లక్షలు అని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడారు. వాహన మిత్ర పథకం ద్వారా ముఖ్యమంత్రి పేదల బతుకుల్లో వెలుగు నింపారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత మంచి జరగాలంటే మళ్లీ మళ్లీ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆకాంక్షించారు.







# వాహన యజమానుల కళ్ళల్లో ఆనందం నింపేందుకు వై.యస్.ఆర్. వాహన మిత్ర పథకం

## జిల్లాలో 13,457 మంది వాహనమిత్ర లబ్ధిదారుల ఖాతాల్లో రూ.13.46 కోట్లు జమ




శ్రీకాకుళం (విజయభాను న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి తన సుదీర్ఘ పాదయాత్రలో ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్ల కష్టాలు,బాధలు విని మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే బాధలన్నీ తొలగిపోతాయని హామీ ఇచ్చానని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఇచ్చిన హామీలో భాగంగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆటో, టాక్సీ, మ్యాక్సీ క్యాబ్, వాహన యజమానుల కళ్ళల్లో ఆనందం నింపేందుకు వై.యస్.ఆర్. వాహన మిత్ర పథకం ద్వారా ప్రతి ఏటా రూ.10వేలు వంతున బటన్ నొక్కి వారి ఖాతాల్లో నేరుగా జమచేయడం జరుగుతుందన్నారు. వై.ఎస్.ఆర్ వాహనమిత్ర ప్రారంభోత్సవ కార్యక్రమం విశాఖపట్నంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని 2 లక్షల 65 వేల మంది లబ్దిదారులకు మీట నొక్కి వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. జిల్లాస్థాయిలో ఈ కార్యక్రమం స్థానిక అంబేద్కర్ కళావేదికలో రవాణా శాఖ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు ముఖ్య అతిథిగా పాల్గొనగా, శాసన మండలి సభ్యులు దువ్వాడ శ్రీనివాస్, మాజీ ఉపముఖ్యమంత్రి, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్,సంయుక్త కలెక్టర్ ఎం.విజయసునీత పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ మీరు అండగా ఉన్నారని ముఖ్య మంత్రి నిబ్బరంగా ఉన్నారని, ప్రతి లబ్ధిదారునికు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఆటోరిక్షా, టాక్సీ, మ్యాక్స్ క్యాబ్ డ్రైవర్లు మరియు యజమానులకు ఆర్థిక సహాయం క్రింద రూ 261 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి జమచేయడం జరిగిందని అన్నారు. గత నాలుగేళ్లలో రూ.1025 కోట్లు ఆర్థిక సహాయం అందించిన ఘనత వై ఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని చెప్పారు. జిల్లాలో ఈ పథకం ద్వారా 13,492 మందికి రూ.13.49 కోట్లు ఖాతాలకు జమచేయడం జరుగుతుందని చెప్పారు. అనంతరం అతిధులతో కలిసి నమూనా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు.2019 అక్టోబర్ 4న ప్రవేశపెట్టిన ఈ పథకం క్రింద జిల్లాలో 2019-20సం.లో 13,539 మంది లబ్ధిదారులకు రూ.13.53 కోట్లు, 2020-21లో కోవిడ్ పరిస్థితి కారణంగా లబ్ధిదారులకు జీవనోపాది కోల్పోవడాన్ని దృష్టిలో ఉంచుకుని 4 నెలలు ముందుగానే 15,484 మందికి రూ.15.45 కోట్లు,2021-22లో 14,978 మందికి రూ.14.98 కోట్లు అందజేయడం జరిగింది. నాలుగో విడతగా 2022-23 సం.లో వాహన మిత్ర పథకం ద్వారా 13,492 మందికి రూ.13.49 కోట్లు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందని వివరించారు. శాసన మండలి సభ్యులు దువ్వాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ గత నాలుగేళ్ల క్రితం వర్షాకాలం, ఎండాకాలం అని చూడకుండా పాదయాత్ర చేసే సమయంలో ఆటో డ్రైవర్ల కష్టాలు విని అటో కార్మికుడికి షర్ట్ ఇవ్వండి అని అడిగి వేసుకొని నేనున్నాను, నేను విన్నాను, నేను ఉన్నాను అని మాట ఇచ్చి నిలబెట్టుకున్న ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. వాహన డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు పాటించి అందరిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని కోరారు. సంయుక్త కలెక్టర్ ఎం విజయసునీత మాట్లాడుతూ వాహన మిత్ర లబ్ధిదారులకు ప్రభుత్వ యంత్రాంగం తరుపున శుభాకాంక్షలు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రతి ఒక్కరి ప్రయాణాన్ని జాగ్రత్తగా వారి గమ్యస్థానానికి సురక్షితంగా చేరుస్తూ సేవలందిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఈ రోజు రూ, 261కోట్లు, జిల్లాకు సంబంధించి రూ.13.46 కోట్లు ముఖ్యమంత్రి విడుదల చేసారని, ఇది ఒక శుభపరిణామమని అన్నారు. స్కూల్ పిల్లలకు పాఠశాలలకు చేర్చినప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్య మంత్రి ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర కళింగకోమటి కార్పొరేషన్ ఛైర్మన్ అంధవరపు సూరిబాబు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ మూకళ్ళ తాతబాబు, మాజీ డి.సి.సి.ఎం ఛైర్మన్ గొండు కృష్ణ మూర్తి, రెవెన్యూ డివిజనల్ అధికారి బోడేపల్లి శాంతి ఉప రవాణా కమీషనర్ డా. వడ్డి సుందర్, ఆర్.టి.ఓ మంగాదేవి, మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్లు వేణుగోపాలరావు, శివరాంగోపాల్, ఎం.వి.ఐ లలిత, సుమన్ కుమార్, రమేష్, శ్రావ్య, శిరీష, మాధవి, గంటా శ్రీనివాస రెడ్డి, వాహన మిత్ర లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ విధ్వంసం గురించి బాబు మాట్లాడడం విడ్డూరం

**- కుటుంబ విలువలు తెలియని చంద్రబాబు**

**- టిడిపి తప్పుడు ప్రచారం చెయ్యడంలో సిగ్గు,ఎగ్గూ వదిలేసింది**

**- ట్విట్టర్ లో ఎంపి(రాజ్యసభ) విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం, (విజయభాను న్యూస్): ప్రతిపక్ష నేత చంద్రబాబు కరకట్ట ఇంటి దగ్గరే కృష్ణలో ఇసుక అక్రమ డ్రెడ్జింగుతో కృత్రిమ ద్వీపాల ఏర్పాటుకు అనుమ తించారని రాజ్యసభ సభ్యులు, వైఎస్ఆర్ సిఎ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి మండిపడ్డారు.శుక్రవారం ట్విట్టర్ లో పలు అంశాలపై ఆయన స్పందించారు. చంద్రబాబు పర్యావరణ విధ్వంసం గురించి మాట్లాడటం విడ్డూరంగా వుందన్నారు. రిక్రియేషన్ సెంటర్లు వస్తే టూరిస్టులను ఆకర్షించవచ్చని కుల మీడియాలో టిడిపి అధినేత వ్రాయించాడాని గుర్తు చేశారు. లక్షల కోట్ల అమరావతి స్కామ్ మొదలు ఇసుక, మట్టి, లేటరైట్, పురుగు మందులు, నకిలీ విత్తనాలు, నాణ్యత లేని మందుల వరకు మాఫియా వ్యవస్థలను సృష్టించి చెదపురుగుల్లా రాష్ట్రం మీదకు వదిలిన చరిత్ర చంద్రబాబుదేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. విలువలు లేని చంద్రబాబు కుటుంబం విలువలు గురించి మాట్లాడటం ఏంటిని ఆయన ప్రశ్నించారు.తల్లిదండ్రులు మరణిస్తే తలకొరివి పెట్టనోడు, సోదరుణ్ణి గొలుసులతో బంధించినోడు. లోకేష్ తాత ఎవరంటే ఖర్జూరనాయుడు పేరు దాచిపెట్టి ఎన్టీఆర్ అంటూ ప్రచారం చేస్తున్నోడు చంద్రబాబు కాదా అని ఆయన ప్రశ్నించారు.

విపత్తు నిర్వహణపై ప్రభుత్వంపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యాలపై ఘాటుగా స్పందించారు. పచ్చకామెర్లు సోకిన చంద్రబాబు కళ్ళకు ప్రభుత్వం చేసే మంచి పనులేవీ కనిపించవు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు బస్సులో పడుకున్నట్లు పోజులిస్తాడు,కొడుకు లోకేశ్ బుల్లెట్ బండెక్కి ముంపు ప్రాంతాలంటూ పురవీధుల్లో షికారు చేస్తాడని ఎద్దేవా చేశారు. చంద్రబాబు అనుకుల మీడియా ఎదో చేసేసినట్టు భజన మొదలు పెట్టేవారని చెప్పారు. అమరావతిని కొలంబో చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చాడని, ఆయన్ని దింపి ప్రజలు రాష్ట్రాన్ని, తమను తాము కాపాడుకున్నారని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు టిడిపి అధినేతను కొలంబో పంపిస్తారని చెప్పారు.చంద్రబాబుకు స్నేహితుడైన శ్రీలంక అధ్యక్షుడు గొటబాయను శరణార్థిగా సింగపూర్ అనుమతించడం లేదట అని చెప్పారు. రాజభవనంలో ఉండాల్సినోడిని బాబు చెత్త సలహాలతో శరణార్థిగా మార్చేశాడని పెర్కోన్నారు. టిడిపి తప్పుడు ప్రచారం చెయ్యడంలో సిగ్గు,ఎగ్గూ వదిలేసిందని మండిపడ్డారు . ఏపి 25 ఎక్కడిదో ఈ 420లకు తెలియదా? అని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో నిజామాబాద్ ఆక్సిడెంట్ ఫోటోలు పెట్టి వాటిని ఆంధ్రాకు ఆపాదించి అడ్డంగా దొరికిపోయారని చెప్పారు. ఈ విష ప్రచారం చూస్తుంటే రోడ్లను టీడీపీ వాళ్ళే తవ్వుతున్నారేమో అన్న అనుమానం కలుగుతోందని ఎంపీ విజయసాయిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

